ప్రథమముద్రణము : 1000 కాపీలు 1958
ద్వితీయముద్రణము : 1000 కాపీలు 1983
మూల్యము : రు 10/-

ప్రశంస

జననంబభ్యుదయములకు,
ఖననము సద్భక్తి భూమిగర్భమణులకున్
హానన మఘములకు, 'సాయీ
మననం' బౌషధము జననమరణంబులకున్

చీరాల
21-8-58

కీ. శే. బందా ఆదినారాం

ముద్రణము :
పి. రామకృష్ణమూర్తి,
మేనేజింగ్ డైరెక్టర్.
వెల్‌కమ్ ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు - 2.

ఓం శ్రీసాయీ సద్గురవేనమః

శ్రీ సాయీ మననము

(మూడు సర్గములు)



రచయిత:

కీ. శే. శ్రీ బాపట్ల హనుమంతరావుగారు

ప్రచురణకర్త

బాపట్ల వేంకటపార్థసారధి

శ్రీ సాయీనిలయమ్, చెరువు (P. O.) 522 113

Foreward

All India Sai Samaj (Regd)
Mylapore - Madras-4.

President : Sri T. Keseva Rao : 6-11-83

Respected brother devotee, B.V. Pardhasaradhy garu,
Pranamams.

I always remember your great and kind father Sri Bapatla Hanumantha Rao garu, who has done great services for spread of Sai Baba's message of Love and Service. The Sai Kuteer in Chinnaganjam is a standing monument of his surrender and seva to Lord Sai Krishna.

I am happy to note your desire to reprint Sri Sai Mananam written by your father as requested by our Master Gurudev H. H. B. V. Narasimhaswamiji. It is significant your desire to release it now to make the 10th anniversary of your father.

Sainadh Mananam is at once a Sadhana and the Goal to be achieved, The book written by your father is doubly blessed since it is the work of a great Bhakta-as your father was and having been blessed by H. H. Narasimhaswamiji. Your father Shri Bapatla Hanumantha Rao garu is an embodiment of Seva and simplicity and the more is the out pouring of his love of Sri Sai Baba.

The Sainadha Mananam of Sri Hanumantha Rao garu is indeed a precious treasure and will inspire the devotees to obtain Sai's grace.

yours Ever in Sai Service
at the feet of the Master.

(Sd) T. K E S A V A R A O
Jai Sai Ram

ఓం శ్రీసాయినాథాయనమః

శ్రీ సాయిప్రసన్న!

వి జ్ఞ ప్తి

సోదరీ సోదర సాయిభక్తులారా!

శ్రీ సాయినాధుని కృప, మీ అందర సహకారసంపత్తి యాధార ముగా మా జనకులు కీ. శే. బాపట్ల హనుమంతరావుగారు రచించిన "శ్రీ సాయిమననము" పునర్ముద్రణ గావించి మీకందించ గలిగితిని. మనము ఆ ప్రభుని అనుగ్రహ ప్రభావమున శ్రీ సాయినిలయ ప్రచురణములు 21 ప్రకటించగల్గితిమి. తన లీలలు విశదపర్చుచు, యే గ్రంధమునకు యెంత వలయునో అంతకు తగు పోషకులను సేకరించుకొని, బాబా మన ద్వారా యీ కార్యక్రమములను నిర్వర్తింపచేయుచుండుటయే మన అదృష్టము. కోరినవార్కి వలయు గ్రంథములు పంపుటయు, వారిచ్చుకానుకలతో మరొక గ్రంథము ముద్రణగావించి శ్రీ సాయిప్రభుని ప్రేమతత్వము సర్వజను లకు బోధపర్చుటయే బాబా మనకు నిర్ణయించిన సేవాకార్యక్రమము.

ఈ గ్రంథమునకు 'తొ లి ప లు కు' (foreword) వ్రాసి పంపిన సోదర సాయిభక్తుడు అఖిలభారత సాయి సమాజాధ్యక్షులు శ్రీ టి. కేశవర్రావు, మద్రాసుగార్కి నా హృదయపూర్వక నమస్కార శతంబులు సమర్పించుకొను చున్నాను.

1984 సంవత్సరములో, మా తండ్రిగారు రచించిన 1. "శ్రీ సాయీ అనుసరణము" 2. "శ్రీసాయీ విజయము" అను బాబా జీవిత చరిత్ర అందరు చదువుకొనుటకు అనువుగ సులభశైలిలో జంగమ కథగ వెలువడినదియు పునర్ముద్రణ సంకల్పించ బడెను. మీరు నాయందు చూపుచున్న ప్రేమాభిమానములు యికముందును ప్రకటించి తగురీతి సహాయమందించగల శక్తి సామర్ధ్యములు ఆయురారోగ్య ఐశ్వర్యములు శ్రీ సాయీప్రభువు మీకు ప్రసాదించి పరిరక్షింప నా ప్రార్థన.

తలచు వాని కలతఁ బాపఁ గలుగువేల్పు !
పిలుచువాని మొఱాలింపఁ గలుగు ప్రభువు !
కొలుచువాని కోరికఁదీర్పఁ గలుగు ఱేడు !
కరుణఁ గురిపించునతడె సద్గురువు సాయి !

శ్రీ సాయీనిలయమ్
చెరపు
17—11—83

ఇట్లు
శ్రీ సాయీభక్త పాదరేణువు
బాపట్ల వేంకటపార్థసారధి

పోషకులు

శ్రీ. బొడ్డు రామయ్యగారు విశాఖపట్టణము. రు 416-00
శ్రీ T. రామమోహనరావుగారు, విజయవాడ రు 300-00
శ్రీ. N రాధాపతిరావు B. A. విజయవాడ, రు 170-00
శ్రీ. G. రామారావు ఖరగ్‌పూర్ రు 150-00
శ్రీ. C. విస్సావధానులు రాజమండ్రి రు 130-00
శ్రీ. S.V. రాఘవులు హైదరాబాదు. రు 130-00
శ్రీ. గండ్లూరి గోవిందరావు తాడేపల్లిగూడెం. రు 123-00
శ్రీ. మంచికంటి వెంకట రామకృష్ణరావు,
JE బొంబాయి రు 116-00
శ్రీ. Major పూజారి శ్రీనివాసరావు సికిందరాబాదు రు 100-00
శ్రీ. C లక్ష్మీనారాయణ S. B. I. నలసబుగడ్డ రు 75-00
శ్రీ. భావరాజు భీమశంకరం వేగాయమ్మపేట రు 50-00
శ్రీ. P.V.K. రావు. ఉయ్యూరు రు 50-00
శ్రీ. N. వెంకటేశ్వర్లు Bsc(Agl) ఉండి రు 50-00
శ్రీ. M. గిరిజాపతిరావు భీమునిపట్నం రు 50-00
శ్రీ. మానాప్రగడ సీతారామమూర్తి విశాఖపట్టణం రు 50-00
శ్రీ. మతి R. శేషమ్మ కోరుమామిడి రు 50-00
శ్రీ పాటిబండ్ల కృష్ణప్రసాద్ చేబ్రోలు రు 43-00
శ్రీ. ఆకుల రోశయ్య AE నర్సాపురం రు 40-00
శ్రీ. నాగుబండి వెంకటేశ్వరరావు పలూరు రు 40-00

శ్రీ. నూతులపాటి సత్యనారాయణ శర్మగారు
కాటకూటేశ్వరం రు 35-00

శ్రీ. ఆత్రేయవరపు కృష్ణమూర్తి పాలకొల్లు. రు 30-00

శ్రీ. తమ్మినీడి వెంకటనారాయణ B.A.B.L శివగాలపల్లి
రు 30-00

శ్రీ. L.S.V. రమణమూర్తి సికందరాబాదు రు 30-00

శ్రీ. శేషగిరి సత్యనారాయణ, రామచంద్రాపురం రు 25-00

శ్రీ. మాడా నాగలింగం, రాజమండ్రి రు 25-00

శ్రీ. పట్నం సుధాకరం దొడ్లేరు. రు 25-00

శ్రీ. D. అంజమరాజు మోహినిపురం. రు 25-00

శ్రీ. (కీ. శే.) R. సీతారామయ్య ఖరగ్‌పుర్ రు 25-00

శ్రీ. M.R. ప్రసాద్ హైదరాబాదు రు 25-00

శ్రీ కోకా సత్యనారాయణరావు రాజమండ్రి రు 25-00

శ్రీ.. V. అమరలింగేశ్వరరావు తిరుపతి. రు 22-00

శ్రీ. S. సుబ్బారావు ఎ.యస్.యమ్ ఉలవపాడు రు 20-00

శ్రీ. A. ప్రదీపరెడ్డి యమ్ ఏ హైదరాబాదు రు 20-00

శ్రీ M. రామమూర్తి, వీరి సతీమణి లక్ష్మికుమారి
రైల్వేకోడూరు రు 20-00

శ్రీ శ్రీగిరి శేషగిరిరావు, కె. యం గుండ్లపల్లి రు 20-00

శ్రీ K. కృష్ణారావు, జె యల్ కోవూరు రు 20-00

శ్రీమతి K. అన్నపూర్ణ, జబల్‌పూర్ రు 20-00

శ్రీమతి D. సుశీల, మద్రాసు రు 20_00

శ్రీ పి. లక్ష్మీపతి, M. A. B. Ed., తాడిపాళ్ళ రు 16_00

శ్రీ డి. బి. వి. నారాయణాచార్యులు, నర్సిపట్నం రు 1_500

శ్రీ ఎల్. శోభారాంశింగు, మచిలీపట్టణం రు 15_00

శ్రీ ఆర్. ఎస్. రావు, కడప్పా రు 15_00

శ్రీ ఆర్. రామచంద్రరావు, మార్కాపురం రు 15_00

శ్రీ టి. వెంకటేశ్వర్లు. కోయంబత్తూరు రు 12_00

శ్రీ జె వి. రమణయ్య, పెద్దాపురం రు 12-00

శ్రీ ఎస్. వెంకటస్వామి, కమలాపురం రు 12_00

శ్రీ సి. యస్. రావు, మద్రాసు రు 12_00

శ్రీ కే. పిచ్చయ్య, హైదరాబాద్ రు 11_00

శ్రీ వై. శ్రీరాములు, ఆగర్రు రు 10-00

శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తి, గుంటూరు రు 10-00

శ్రీ భోగరాజు జోగిరాజు, జిన్నూరు రు 10_00

శ్రీ శీలంశెట్టి వీరవెంకటసత్యనారాయణ, కొవ్వూరు రు 10-00

శ్రీ పి. బసవనర్సన్న, సర్పంచ్, రావిపాడు రు 8-00

శ్రీ అత్తులూరి వెంకట్రావు, ఖరగ్‌పూర్ రు 5_00

శ్రీ యం. సత్యనారాయణ, ఖరగ్‌పూర్ రు 5_00

శ్రీ వి. సూర్యనారాయణ, A.A.O పోడూరు రు 5_00

శ్రీ కె. రామకృష్ణరావు, E.O. పోడూరు	రు 5-00
శ్రీ యం. ఆర్. ప్రసాద్, హైదరాబాదు	రు 5-00
శ్రీమతి డి. అరవింద, హైదరాబాదు	రు 5-00
శ్రీ కె. ఆనందతీర్థులు, ఒంగోలు	రు 5-00
శ్రీ కె. శంకరయ్య, చెరువు	రు 5-00
శ్రీ జి. వి. వి. సాయిప్రసాద్, వెదురుపాక	రు 5-00
శ్రీ యం. కృష్ణానందం, గుంటూరు	రు 5-00
శ్రీ చేబ్రోలు కోటేశ్వరరావు, శ్రీశైలంప్రాజెక్టు	రు 5-00

విషయసూచిక

ప్రథమ సర్గము

విషయము	పుటసంఖ్య
ఆశీస్సు	
విజ్ఞప్తి	
మంగళా శాసనము	1
శ్రీసాయీనామనిర్వచనము, అంజలి	2
సాయీనామ మహిమ	4
గురుమహిమ-గురు స్తుతి	16
పాదోదకము	23
మంగల ఆరాత్రికము	25
నైవేద్యము, ఆధ్యాత్మిక నైవేద్యము	26
ఆత్మనివేదనము	27
కర్పూర హారతి, ధ్యానము	28

ద్వితీయసర్గము

శ్రీ సాయీ మహత్త్వము	33
శ్రీ సాయీ భక్తికి అధికారి	37
శ్రీ సాయీ మంత్రము	38
శ్రీ సాయీ నామము-ఔషధము	39
శ్రీ సాయీనామ జప విశేషము	40
శ్రీ సాయీ భక్తులు	42
బాబా అభయ ప్రధానము	46

భాషా బోధ 49
శ్రీ సాయీ కృపావిశేషము 53
శ్రీ సాయీ ప్రభువే శరణ్యుఁడు 55
నమస్కృతి 58
సమాశ్రయము 61
నమోవాకములు 65

తృతీయ సర్గము

ప్రణతి 67
శరణాగతి 70
కర్మఫలమనుల్లంఘనీయము 72
శరణాగతి-ఆవశ్యకత 73
సాక్షాత్కారము 77
సాక్షాత్కార ప్రార్థన 78
శ్రీసాయీ రామునేకాంశమీ సకలజగము 79
శ్రీసాయీ నారాయణమంత్రము 81
హితబోధ-ఆశ్రయము 82
జ్ఞానము 84
బ్రహ్మానంద నిర్వచనము 85
సిద్ధాంతము 86
అలిప్తస్థితి 86
లయధ్యానము 88
ప్రతిజ్ఞ-ప్రార్థనము 89
ఫలశ్రుతి 93

—o—

ఓమ్

శ్రీ సాయీ సద్గురవే నమః

ప్రార్థన

సాకారుండవో, లేక, ని
రాకారుఁడవో, మఱేమి యగుదువో యెఱుఁగన్
నాకగునె ? శ్రితుఁడ, జడుఁడను,
సాకవె ! నీ కరుణఁ బఱపి సాయీనాథా !

సందేహము లడఁపవె ! నీ
యందున నేకాంతభక్తి నందింపవె ! ని
న్నందేమఱ నీకవె ! యఘ
సందోహముఁ బాపఁగదవె ! సాయీనాథా !

చేయఁదగని పనులు చేసితి నెన్నియో
చేయఁదగిన వానిఁ జేయనైతిఁ,
కృపణుఁడైన నాకు నిఁక వేఱు గతిలేదు
కరుణఁ బఱపి ప్రోవఁ గదవె ! సాయి !

—౦—

శ్రీః

ఆశీస్సు

శ్రీ సాయిభక్తులకు ఈ పుస్తకము మిక్కిలి యుపయోగకరము. శ్రీ సాయిబాబా ఈ రచయితను ఎల్ల విధముల అనుగ్రహించునుగాత !

శ్రీసాయినిలయము
షెన్నాయినగర్
మద్రాసు 30
11-8-'58

స్వామి కేశవయ్యాజీ.

ఓమ్

శ్రీవేంకటేశాయనమః

శ్రీసాయినాథాయనమః

విజ్ఞప్తి

భక్తజనులారా!

దైవానుగ్రహమునను, సాధుభక్త జనానుగ్రహమునను "శ్రీ సాయీ మననము" అను కృతిని ఆంధ్రలోకమునకు సమర్పించు భాగ్యము కలిగినది. శ్రీ సాయీబాబా రూపమున నవతరించిన యాపరంధాముఁ డెవరెవరిచే నేమేమి చేయించఁ దలఁచెనో వానినిఁ బూర్తిఁగావించును. ప్రతిజీవియు నేదో ఒక పని కొఱకే యీ ప్రపంచ నాటకరంగమున పాత్రధారియై ప్రవేశించును. ఆపాత్ర కార్యము ముగిసినతోడనే రంగస్థలమునుండి నిష్క్రమించును. మంచి చెడు లుగ, ఉచ్చ నీచములుగ, నా యా పాత్రల కార్యములు-పాత్రలు గోచరించి నను సకలమును విధి విధానము ననుసరించియే జరుగును. అందఱు రాజులు మంత్రులుగ, నందఱు భటులుగ నుండిన నాటకము సాగునా? రాజునకు గౌర, వము ప్రక్కన మంత్రులు భటులుండిననే కలుగును. కుజనులున్నప్పుడే సుజనుల ఆధిక్యత ప్రకటమగును. రావణుఁడే లేకుండిన శ్రీరాముని, దుర్యో ధనుఁడే లేకుండిన ధర్మరాజును గూర్చి మనమింతగా చెప్పుకొననుగదా ? చీకటియే లేనియెడల సూర్యచంద్రాదులకిట్టి పూజ్యతయేకలుగదు. జగన్నాటక సూత్రధారుఁడగు శ్రీనారాయణుఁడు తన విశ్వలీలలఁ బ్రదర్శించుటకు వివిధ గుణాధికములు గల పాత్రలఁ బ్రవేశపెట్టి వారివలనఁ బ్రదర్శింపఁ దలచిన పనులను జేయించి, నిష్క్రమింప జేయును. కావున ప్రపంచ మొక పఠ నీయ గ్రంథము. దానిని పఠించి ప్రతిజీవియు చెడుమార్గమును విడచి సాధు మార్గము ననుసరించి జన్మ సాఫల్యము వడయఁ బ్రయత్నింపదగును.

ఈ విశ్వనాటకరంగమున నేను నొక పాత్రను. విద్యార్థి దశయందు

పెద్దచదువులు చదువుకున్నను, సంస్కృతాంధ్రాంగ్ల భాషలయందుఁ బిదప హిందీభాషయందుఁ గొంత కృషి సల్పియుంటిని. ఉపాధ్యాయవృత్తిలో జీవనము ప్రారంభించితిని. అందలి సంపాదన సంసార పోషణకుఁ జాలదని వ్యాపారమున విత్తమార్జింప వలయునని సంకల్పించి యొకప్రక్కన ఉపాధ్యాయవృత్తి మఱియొకట వ్యాపారము నడుపఁజూచితిని. చివరకు వ్యాపారము వ్యవహారముగ పరిణమించి అభియోగములు, కష్టములు, ప్రాప్తించెను. అధిక విత్తము గడింపకపోగా, ఉన్న కొద్ది భూవసతియు నాశనమై తుదకు జీవితముపై విరక్తి గాలిగి మరణంబే శ్రేయమనిపించు గతి గలిగినది. అట్టి సమయమున-తారణ సంవత్సర పుష్య శుద్ధ ౧౨లు (27-12-44 5-00, A. M.) మంగళవారము తెల్లవారుజామున 5 గంటలకు బంగారుచాయ గలిగి ఆజాను బాహుఁడు తెల్లనికుప్పి, తలకు గుడ్డ, గడ్డముగల ఒక మహానుభావుఁడు స్వప్నమునఁ దోచెను. ఎన్ని యొడుదొడుకులు గలిగినను బాల్యమునుండి మంచిబాలురతోడి చెలిమివలన దైవభక్తి యేకొంచెమో యొక ప్రక్కన నొదిగియుండుటచే కలలో నెవరేని పెద్దలు గోచరించిన సాఁగిలఁబడి మ్రొక్కునలవాటు కలిగియుంటిని. ఆకారణమున నెదుటఁ దోఁచిన యా మహనీయునకు సాష్టాంగ నమస్కృతులుగావించి దోసిలొగ్గి నిలచియుంటిని. ఆవ్యక్తి చేతిసన్నచే నన్ను "రారా! ఇటురమ్మ" - అని దగ్గరకు జీరి "నీవు ఏమేమి వ్రాసితివిరా?" - అని ప్రశ్నించెను.

1. శ్రీమద్భగవద్గీతామృతము. (భగవద్గీతలు - ప్రతి శ్లోక తెనుగు పద్యము)
2. ప్రబోధ సుధాకరము. (శ్రీ శంకర భగవత్పాద రచితప్రకరణ గ్రంథమునకు ప్రతిశ్లోక తెనుఁగు పద్యము)
3. ప్రేమామృతము. (నారద భక్తి సూత్రములు. టీక తెనుఁగుపద్యము-వివర్ణ గీతమాలిక.) మొదలగు గ్రంధములు రచించితినని మనవి

చేసితిని. అంతట నామహాత్ముఁడు "సరే! వానినట్లుండనిమ్ము-ఇఁకనీవు వీనిని- వీనినిరచింపుము" - అని పలికెను. "చిత్తము - అలాగేరచింతును." - అని నేను సమ్మతిఁ దెలిపితిని. ఆ మహాపురుషుఁడు నన్ను కరమున స్పృశించి ఆశ్వీరదించి అదృశ్యుఁడయ్యెను. కనులు తెఱచితిని. తెల్లవాఱెను.

కాలకృత్యములఁదీర్చుకొని, "యీస్వప్న మేమియా?" అని యాలోచింకుకొనుచుంటిని. కలఁగని గంటయైనకాలేదు! చీరాలనుండి నా చిన్ననాటి మిత్రుడును, నా యీ జీవితమున ఆధ్యాత్మిక మార్గోపదేశియగు శ్రీ బందా ఆదినారాయణగారు (అప్పటిలో నేనున్న బాపట్లకు) నాదగ్గఱకువచ్చి అఖిల భారత శ్రీ సా యీ సంఘాధ్యక్షుఁడు- పూజ్యశ్రీ. బి. వి. నరసింహస్వామి గారు చీరాలకు విజయంచేసి 'శ్రీ సాయిబాబా'ను గూర్చి ఉపన్యాసము లిచ్చుచున్నారు. నీవేమియో వ్రాయవలయునట - శ్రీ కామరాజు గడ్డ నరసింహారావుగారు **(Sanitary Inspector-retired)** నిన్ను వెంఁటగొనిరమ్మని రైలుచార్జిగూడ ఇచ్చి పంపినారు" అనిచెప్పి నన్ను వెంటగొనిపోయి యారాత్రి శ్రీ నరసింహస్వామిగారి దర్శనము చేయించిరి. సాగిలఁబడి మ్రొక్కిన నన్ను వారాశీర్వదించి శ్రీ సాయిబాబానుగూర్చిన కృతులు శ్రీ సాయీమననము మొదలగునవి తెనుగున రచింపవలసినదిగ ఆనతిచ్చిరి. వారప్పటికి ప్రచురించిన కృతుల నాకు ప్రసాదించిరి.

అంతవరకు "కలలోఁదోచిన వ్యక్తి యెవరా?" యని తలంచితిని. శ్రీ సాయిబాబాను గూర్చి వినియెఱుఁగని నేను మఱుదినమున జరిగిన యీపై సంఘటనము గమనించి, శ్రీసాయిప్రభువు అనుగ్రహము నేటికి నాపై గలిగినదిగదా! అని, మనమున నుప్పొంగి బాబాకు ధన్యవాదములర్పించితిని. ఆదినమే శ్రీకృష్ణ రామ శివ మారుతీస్వరూప శ్రీ సాయీ నాథుని పటము

సంపాదించితిని. పతితుడనై బ్రతుకుపై నసూయ గలిగిన నాపై శ్రీ సాయీ ప్రభువున కనుగ్రహము కలిగి, తన యాస్థానమున నొక కవి (కింకరు) గా నియమించుకొని, వ్యసనాతపమున శోషిల్లిన నాజీవనలతిక కమృత పరిషేచనముచేసి సముద్ధరించిన బాబాకు వేనతులర్పించితిని.

స్వ ప్న వృ త్తాం త ము

"చనియె నలుఁబది రెండు వర్షము లు పీని,
కంత దనుక నెయ్యెడ నుంటి వయ్య! నీవు?
అప్పటికి నీకు జ్ఞాపకం బైతి నేమి?
ద్వారకా మాయి సాయిబాబా ! మహాత్మ !

ఏను నినుఁజేరుటనిన నాకేమి యెఱుక
మోహ వారాశి యందున మునుఁగు కతన !
నీదు బిడ్డల సాకఁగ నీక చెల్లు ;
సత్యమిది; ద్వారకా మాయి సాయిదేవ !

సమసె బంధు మిత్ర జాయా సుతక్షేత్ర
వివిధ భోగ గర్వ విస్మృతంబు ;
శేషమొందె సాయి ! "శిరిడి సంస్థాన
కవి" నటంచు నెగడు గర్వమొకటి.

గురు జనుల సేవచే నేర్చికొన్న చదువు
లేశమైన నీ వానిలో లేదు– లేదు;
వీని యందేమి కాంచి యాస్థాన కవిఁగ
సలిపి కొంటివో యెఱుఁగ– శ్రీసాయిదేవ !

నీకృతులు వల్కు తటి నాదు వాకు నందు
నిలిచి నీవు పల్కించిన పలుకుఁబలుకు
వాఁడ;- నిందు నాఘనత యేజాడలేదు ;
సైపు దొసఁగులు పొసగిన సాయినాథ !"

(శ్రీ సాయి కరుణ)

ఎందుకుఁగొఱగాని నాపై శ్రీసాయీ ప్రభువున కనుగ్రహము గలిగిన దనుట- అది నా పురాకృత సుకృత లేశ మేమోకాని, యీ జన్మలో నేనా వించిన మంచిపని లేశమేనియు లేదని మనవి చేయుచున్నాఁడను.

"అయ ముత్త మోఽయ మధమో జాత్యా రూపేణ సంపదా వయసా
శ్లాఘ్యోఽశ్లాఘ్యో వేత్థం నవేత్తి భగవా ననుగ్రహావసరే."

"జాతి రూప వయో భాగ్య సంచ యమున
నీతఁ డుత్తముఁ డధముఁ డౌనీతఁ డితఁడు
శ్లాఘనీయుండు నీతఁ డశ్లాఘ్యుఁడనుచు
నెంచఁబోడు కృష్ణుఁడనుగ్రహించు వేళ."

(ప్రబోధసుధాకరము(౧౮) అనుగ్రహ ప్రకరణము.)

దైవ మనుగ్రహింపఁ దలఁచు నేని ఉత్తమాధమ చర్చలు జాతి విద్యా రూప సంప దాదుల తారతమ్య వివేచనలతోఁ బనిలేదు. పూర్వజన్మ సమార్జిత సుకృత లేశమున్నఁజాలును. ఈవిషయమునే తలంచుచు 'శ్రీ సాయి స్మరణ' యందిట్లు పలికితిని:-

"తొలి జన్మంబున శిర్డియందు ద్విజ జంతు స్థాణు పృథ్వీజగు
ల్మల తానేకములందొకండ నయి ప్రేమన్ నీవా నీభక్తులో

మెలఁగన్ దత్పద రేణు సంగతిని నీ మేనొందితిన్ నీ పదం
బుల ప్రాపొందఁగ నోమునోచితిని; బాబూ! సాయినాథప్రభూ!

తొలి జన్మంబున నీ యనుగ్రహ మదేదో రీతి నార్జింపనేన్
గలదే నీపద కంజ భక్తిఁ గను భాగ్యంబీ భవంబందు? మున్
గల, నన్నేరఁగఁ దీసి ప్రోచుదువె? నీకబ్బాలు పల్కింతువే?
నిలువం బెట్టు దె యింతకాలమును తండ్రీ! సాయినాథప్రభూ!"

(శ్రీ సాయిబాబా పూజాస్తవములు – శ్రీసాయిస్మరణ)

బాబా యీ నన్ను గ్రహించిన విషయము సోదర భక్తులకుఁ దెలుపుకొనుటకింతదనుక వ్రాసినాఁడను. ఆ దినము మొదలు వేయి కనుల పఁ రక్షించుచున్నాడు – రక్షింపఁ గలఁడు. శ్రీ సాయి ప్రభువు తన్నాశ్రయించిన చీమ నేని మనిచి సద్గతి నొసంగఁ గలఁడు. ఇది త్రికాలసత్యము, అని మనవి చేయుచున్నాఁడను.

శ్రీ సాయి ప్రభువు:-

శ్రీసాయి బాబాను గూర్చి యొకటి రెండు విషయములు దెలుపుదును "శ్రీ సాయినాథుడు అవతార పురుషుఁడా? అయిన – ఆయన సాధించినది యేమి?" – అని కొందఱకు సందియము కలుగవచ్చును. నా మిత్రులలో కొందఱు "సాయిబాబా కూడా దేవుఁడేనా? ఉన్న దేవుళ్లు చాలకనా ?" – అని నన్ను ప్రశ్నించిన వారును కలరు. ఈవిషయమును గూర్చి ప్రత్యేకముగ గ్రంథము ప్రచురించి సోదర భక్తుల కందించితిని.

శ్రీరామ– శ్రీ కృష్ణా ద్యవతారములను గూర్చియు నిట్టి కుతర్కములు కావించిన వారును లేక పోలేదు. మత్స్యాద్యవ తారములు దత్తా త్రేయాద్యవ తారములు మనము పరిశీలించిన ఒక యవతారములోని కృతులు మఱి

యొక యవతారమున లేవు. వేని కవి ప్రత్యేకములు. విశిష్టములు. అవతార క్రమము ననుసరించి పరీక్షించిన దుష్టులను వధించుట కంటె దుష్ట హృదయ పరివర్తనముఁగూర్చి, శిష్టులుగా నొనరించిన విషయము లెన్నేనియు గలవు. భగవంతుఁ డవతరించుటకు శంఖ చక్రాద్యాయుధములు- కిరీట పీతాంబర వన మాలాదులు ధరింప నవసరము లేదనియు, సాధారణ వ్యక్తిగ ఒక పేద "ఫకీరు" గఁ గూడ అవతరింప వచ్చునని సూచించుటకే ఆపరాత్పరుఁడు- శ్రీసాయి బాబాగా అవతరించినాఁడు. "విశ్వమానవ ప్రేమ- సర్వ భూతదయాళుత్వము" జనసమాజమునందుఁ బాదుకొలిపి, మానవ సంఘమును, ముఖ్యముగా భారతీయులను చక్క- దిద్దుటయే శ్రీ సాయి నాథావతార విశిష్టత. బాబా బోధించిన విషయములవియే 'మతము' - అను నది మానవ కల్పితము. 'దైవము కలఁడు' అని చెప్పునది యే మతమైనను సాధుసమ్మతమే. సర్వ మత సమాహిత మత స్థాపనార్థమై శ్రీ భగవానుఁడు శ్రీ సాయిబాబాగా అవతరించినాఁడు. ఏ పేరు పెట్టి పిలిచినను అవి యన్నియు దైవమునకు చెందు చున్నవని బాబా ఎల్లరకు ప్రకటించినాఁడు. ప్రదర్శించినాఁడు. మన భారతదేశమున అన్యోన్యమత కలహములతో సదమదమగు హిందూ మహమ్మదీయులకు సఖ్యతఁగూర్చ 'కబీరు' గా నవతరించిన ఆ భగవానుఁడే శ్రీ సాయిబాబాగా అవతరించి, తన యవతార విశిష్టతను ప్రకటించినాఁడు- ప్రకటించుచున్నాఁడు- ప్రకటించఁ గలఁడు. దైవము ప్రేమ- ప్రేమయే దైవమే- అను సత్య సిద్ధాంతము నెల్లర కెఱుక పఱచినాఁడు.

శ్రీ సాయి మననము :-

'మన-జ్ఞానే- ' యను వ్యుత్పత్తి ననుసరించి మననము= చింతనము- అను అర్థము బోధపడు చున్నది. జ్ఞాన స్వరూపమై ప్రాప్యమగు

వస్తువును గూర్చిన చింతనము- మననము. 'సాయి - 'సాఈ' - అను పదమునకు సాయీ నామ నిర్వచనము ప్రథమ సర్గమున రెండవ పద్యమునఁ దెలిపి యుంటిని.

సంస్కృత భాషయందు 'స్వామి' అను శబ్దమునకు హిందీ వికృతి 'సాఈ' అని నిఘంటువు లందు దెలుపఁబడినది. దీని ననుసరించియె గోస్వామి- గోసాఈ- గోసాయీ- అను పదములు నిష్పన్నము లైనవి భగవంతుఁడు జగత్ప్రభువు- జగన్నాధుఁడు కావున- 'స్వామి- సాయీ-' అగుచున్నాఁడు. 'బాబా' అనిన- 'పిత' అని అర్థము. భగవానుఁడు జగత్పిత. బాబా- శబ్దమున మాధుర్య ప్రేమలుట్టి పడుచుండును. జగన్నాధుఁడు- జగత్పిత యగు ఏవ్యక్తి కలఁడో ఆ వ్యక్తి 'సాయిబాబా'. అగుచున్నాఁడు. ప్రపంచమున సాధువులు- గోసాయీలు. (గోస్వాములు) వేనకు వేలుండినను 'సాయీబాబా' అనే అభిధానము 'శిర్డి' యందవతరించిన ఆ సచ్చిదానందాత్మక తత్త్వమునకే అన్వర్థాభి ధానమైనది. పూర్వభవమున (కాశీ) రామానందయోగియై, శ్రీ వేంకటేశావ తారమను ప్రసిద్ధి గాంచిన శ్రీ గోపాలరావుదేశముఖ్- (సేలునందు- శ్రీ వేంకుశ) సద్గురు కృపా కటాక్ష వీక్షణమున వర్ధిల్లి సంపూర్ణ సిద్ధులు అధికారము వడసి అధికార పురుషుఁడై సకల జీవుల సముద్ధరించుటకు శిర్డియందు వెలసినవాఁడు శ్రీ సాయీబాబా.

"నామ చింతామణియ సాయి నామమెందు
నమల చైతన్య రస విగ్రహంబు సాయి;
పూర్ణముక్తుఁడు శుద్ధుఁడై పొలుచు శ్రితుఁడు
నామ నామినలన్ భేద మేమి లేమి"

(శ్రీ సాయి మననము- ప్రథమ సర్గము 65)

శ్రీ రామ- శ్రీ కృష్ణ- అవతారము లందు వలె శ్రీ సాయీ అవతారమునందు నామ- నామినుఁ కట్టి మహత్త్వమూ కలిగినది అట్టిశక్తి ఒకరిచ్చినదికాదు. స్వతస్సిద్ధముగ కలిగినదే అది ఈశ్వరేచ్ఛ నామికంటే నామమునఅద్భుతశక్తి గలదు. నామి చేకూర్పఁజాలనిది నామము చేకూర్పఁగలదు. సాకార బ్రహ్మము- నామి- అవతార సమాప్తి నొంది యదృశ్యమైనను నామము మాత్రము చిరస్థాయిగ నిలుచును. నామియందున్న శక్తుల కంటె నామము నందు అధిక శక్తులు గలవు నామ బలమున నామి ఆకర్షింపఁబడును నామి కంటె నామమే జీవిని ఘోరసంసార పారావారమును దాటింప సమర్థమైనది.

బాబా 40 సంవత్సరములకుఁ బూర్వము భౌతికదేహము విడిచినాఁడు గదా? మనల నెట్లుద్ధరింపఁ గలఁడని సందియ మొందఁబనిలేదు. నామబలమున- ఏక్షణమున భక్తుఁడు పిలుచునో ఆక్షణమున భక్తునిఁ జేరి రక్షణ మొసగఁను భౌతిక దేహము నందున్నప్పటికంటె మిక్కిలిగ, భౌతికదేహము విడచిన తరువాత తన ఆశ్రితుల కెల్ల వేళల నెల్ల విధముల రక్షణ మొసఁగఁగలడు. ఆ 'సాయీ' నామము నందలి బీజాక్షర సంపుటీకరణ మాహాత్మ్యము అద్భుతము. అనుభవైకవేద్యము. 'సాయీ' నామము స్మరించుటకు పలుకుటకు ఎంతస్వాదువు - ఎంతహృద్యమున నుండునో దానిని రుచిచూచినవారికే వేద్యము. ఈవిషయమునుగూర్చి శ్రీసాయీస్మరణము నందిట్లు పలికితిని.

ఏ యయ్యల్ ముదమారఁగా నిడిరో నీకీపేరు ! సుశ్రేయమై
ధ్యేయంబై సకలార్థదంబయి రసాధిష్ఠానమై శ్రావ్యమై
హాయిం గూర్చుఁ దలంచినన్ వినిన నోరారన్ జపింపంగ నీ
' సాయీ ' ద్వ్యక్షర మెల్ల జీవులకు విశ్వాంబందు శిర్డీశ్వరా!

* * * * *

బాబా ! ' సాయి ' పదంబు నీక తగు నన్వర్థాభి ధానంబునై
ప్రాబల్యంబును గాంచు నెల్లెడ సమర్థం బౌచు సందేహమే
లా? బీజాక్షర సంపుటీ కరణ మహాత్మ్యం బగమ్యంబు ; స
త్తా బాహుళ్య మచింత్యమై పఱగు నంతర్యామి! శిర్డీశ్వరా!

(శ్రీ సాయిబాబా పూజాస్తవములు – సాయి స్మరణ)

కీ॥ శే॥ పూజ్యశ్రీ. బి. వి. నరసింహస్వామిగారు **(President, All India Sai Samaj)** శ్రీసాయీనామమే దొకరూపమున భక్తులు స్మరించి తరించుటకు వివిధ పురాణాదు లందుఁ గల భగవానుని స్తోత్రములను శ్రీ సాయీనాథుని పరముగ సమన్వయించుచు నాయాశ్లోకాదుల నేర్చి కూర్చి ' <u>సాయీ నాథ మననము</u> ' అను పేర ప్రచురించిరి. దానిని తెలుఁగునఁ బలుకుమని నాకానతిచ్చిరి. (ఆవిషయము తొలుత వచించితిని)

సాయీ మనము రచించు సమయముననొక పట్టున "దీనిని నేను రచింపగలనా"? యని సంశయించితిని. ఆరాత్రి స్వప్నము–ఒక సభ జరుగు చున్నది. పలువురు భక్తులు చేరిరి. బాబా వచ్చు చున్నాఁడని ఎవరో చెప్పిరి. అంతలో సాయీ ప్రభువు రానే వచ్చెను. బాబా పాదముల వ్రాలి మ్రొక్కితిని. అభయ హస్తమున బాబాస్పృశించెను. బాబాఅగ్రాసనాసీనుఁడయ్యెను. ఆసభలో నున్న పన్యసింపుమనిరి "బాబా! నీ యెదుట నేను పలుకఁగలనా సాహసముగాదా ? నేనేమి పలుకగలను ? — అని మనవి చేసికొంటిని. బాబా చిఱునవ్వునవ్వి "బిడ్డా! ఏమి భయము లేదు. నేను నీ ప్రక్కననుండ జంకనేల? పలుకుము–సంశయ పడకుము" –అని చెప్పెను. అంత "దర్శనా దేవ సాధవః " — "సాధు సందర్శనముమాత్ర సకల మొదవు " అను మాటలు నానోటినుండి వెడలినవి. నిద్రమేల్కాంటిని.

కావున నివి యన్నియు బాబా పలికించిన పలుకులుగాని, నాసమర్థత లేశమేని లేదని మనవిచేయు చున్నాఁడను.

స్వోదర కుటుంబ పోషణకై వ్యయ పెట్టఁ దగినకాలముగతించినను శేషించిన కాలమునే లవమైనభగవంతునిఁ కీర్తించి మానవులు తరించుటకే పూర్వీకులు, సర్వ జనోద్ధరణాభి లాషులగు వ్యాసాదులు పెక్కు పురాణముల రచించి యాయాతావుల భగవంతుని స్తోత్రములఁ గూర్చిరి. ఏరూపమున నైన భగవన్నామము స్మరించి నరులు తరించ వలయు ననియే వారి యాశయము. శ్రీరామ-శ్రీకృష్ణ-శ్రీసాయీ మొదలగుపదముల భేదములను బాటింపకతచ్ఛబ్ది వాచ్యమగు నేవస్తువు గలదో ఆవస్తువునే దృష్టియుందుంచికొని మనస్సును ప్రాపంచకాభి ముఖముఁ గానీయక దైవాభిముఖము చేయుటయే 'మననము' యొక్క యుద్దేశము సాధన చతుష్టయములో 'మననము' రెండవది, పెద్దల వలన వినిన యర్థమును (శ్రవణమును) గూర్చి చింతించుటయే 'మననము' దాని వలన 'నిధి-ధ్యాసలు' అలవడును. దానిమూలమున పరవస్తువు నెఱిఁగి పడయుటకు జీవి పాత్రుఁడగును.

శ్రీ భగవానుని కరుణామృత రస ప్రవాహముసర్వదా సర్వథా ప్రవహించుచునే యుండును. సుకృతలేశము గలజీవి యంజలిపుటమునుబట్టి యా యమృత రసమును గ్రోలితరించుచుండును. అభాగ్యుఁడు దాని దఱిఁ జేరక ఖాత కోదకములఁ గ్రోలుచుండును.

'నామస్మరణా దన్యోపాయం నహి పశ్యామో భవతరణే' సంసార సాగరమును తరించుటకు భగవానుని నామస్మరణముకంటె వేఱుమార్గము లేదు. ఏదొక రూపమున శ్రీ సాయీనామమును స్మరించి తరించుటకే శ్రీ సాయీ మననము తెనుగునఁ బలికి సోదర భక్తులకు సమర్పించుచుంటిని.

శ్రీ సమర్థ సద్గురుదేవుఁడు సాయీప్రభువు భక్తుల నుద్ధరించు విధము.

అవతారములు—సమర్థ సద్గురువులు

సాధు సంరక్షణము ధర్మస్థాపనము కొఱకు భగవానుఁడు ఆయాదేశముల నాయాకాలముల నవతరించుచుండును ఈ యవతారము లేయొక్క జీవినో యుద్ధరించుపనిపూనవు. మానవప్రపంచమున అధర్మమును రూపుమాపి ధర్మమును సంస్థాపించుట వాని ప్రధానకార్యము. అట్టి యవతారములకు సహాయభూతులై వారి పనులందుఁ బాల్గొనుటకు సమర్థ సద్గురువు లుద్భవింతురు. ఆ భగవానుని అపార సామర్థ్య జ్ఞానానందముల వారు వడసి, ప్రపంచమున నాయాజీవులఁజేరి వారిని సముద్ధరించు చుందురు. భగవ దవతారములకు వీరు భిన్నులుకారు. ఆ యవతార మూర్తుల సేవించిన నెట్టి ఫలమో సమర్థ సద్గురువులను సేవించినను అట్టిఫలమే జీవులకుఁగలుగుచుండును. అపార సచ్చిదానంద పూర్ణుఁడగు సమర్థ సద్గురువులలో 'శ్రీ సాయి బాబా' యొకఁడు. అవతారమనిన సమర్థ సద్గురువనిన – ప్రత్యక్ష దైవమే కాని వేఱుకాదు. అని మనము రూఢిగ తెలిసికొనఁదగును. జీవిని 'సత్' శబ్ద వాచ్యుడగు పరమాత్మను ప్రాపింపఁజేయ జాలిన సమర్థుడు కావున 'సద్గురువు' అనిపిలువఁబడుచున్నాఁడు.

సమర్థ సద్గురువు జీవేశ్వరుల కైక్య విధానమును ప్రాప్తింపజేసి జీవిని బంధవిముక్తునిఁ గావింపఁ గలఁడు. ఈ సృష్టియందుఁగల జీవు లెల్లరు నొకజన్మమునుండి మరియొకజన్మముపడయుచుందురు. జీవి పరమాత్మయే యయ్యుమాయాబలమున విడివడిన వాడయ్యెను. జీవులు వారి వారి కర్మ

పరంపరలచే అజ్ఞాన మంతకంత కధికమగుటవలన ఈ సంసార చక్రమున నతివేగమున పరిభ్రమించుచుందురు. దీనినుండివిడివడుటకు జీవులకు సామర్థ్య ములేదు వారివారి కర్మ వాసనలచే ప్రేరేపింపబడి యంతకంత కెక్కుడుగ కామాసక్తులగుదురు. కర్మవాసనా రూపమగు సంసారచక్రము జీవులను దన పిడికిటఁ బట్టియుంచును. నిస్సహాయులగు జీవులు విడివడనేరక వనరు చుందురు. విడివడుటకు ప్రయత్నముఁ గావించువారయ్యు, నంతకంత కధిక మగు బంధములఁ గల్పించుకొనుచు నీ సంసారచక్రమున పరిభ్రమించు చుందురు. అట్టి బంధములనుండి జీవులను ముక్తులఁ గావింపజాలినవారు భగవదవతారులు, తదభిన్నులగుసమర్థ సద్గురువులు. దైవముకంటె అవ తార మెట్లు భిన్నముకాదో అవతారముకంటె సమర్థ సద్గురువు భిన్నుఁడు కాఁడు. కావున సమర్థ సద్గురువు 'ప్రత్యక్షదైవము' – 'అపాంతరాత్మ' – అగుచున్నాఁడు.

ఇట్టి సమర్థ సద్గురువుల శక్తిసామర్థ్యములు ప్రపంచ దృష్టినిఁ జూచు వారికి, మాంత్రికుల, గారడీల, ఐంద్రజాలికుల శక్తులవలె గోచరించును. ఈ రెండు తెగలవారి సామర్థ్యములు–పుట్టువు, స్వభావము, పరిమాణములు, ప్రయోగ కారణాదులచే భిన్నములగుచున్నవి. ఐంద్రజాలికులు మొదలగు వారు వారివారిశక్తుల నతి ప్రయాసమున నార్జింతురు. ఆశక్తులు దేశకాలాదు లచే పరిమితములు. అట్టిశక్తిప్రదర్శనములు స్వప్రయోజన మూలములు. సమర్థ సద్గురువు లట్టి శక్తులకై ప్రయాస పడవలసినపనిలేదు. అవివారివారి పరిపూర్ణ స్థితిప్రాప్తిచే సహజముగకలుగునవి. వానిని ప్రదర్శించుటకు వారు కష్టపడవలసిన పనిలేదు. ఆశక్తులేదొక తెగకు – తరగతికి మాత్రము సంబం ధించునవి కావు. అష్టసిద్ధులనిచెప్పబడు "అణిమాదిసిద్ధులు సైతము సమర్థ సద్గురువుల శక్తులతో సరిపోల్చదగవు. సమర్థసద్గురువు లాయా జీవులయెడ ప్రదర్శించు అద్భుతశక్తులు కేవలము అవ్యాజకరుణాచోదితములు. కాని మఱి

యొండు విధముకాదు. అట్టి సమర్థ సద్గురువుల కరుణకుఁ బాత్రమైనజీవి క్రమముగ పరమాత్మ ప్రాప్తియం దున్నతస్థానము పడయుచుండును.

సమర్థ సద్గురువులు—వారిపద్ధతులు

సమర్థ సద్గురువులు జీవుల నుద్ధరించు విధానములఁ బరిశీలింతము సమర్థ సద్గురు దర్శనభాగ్యము జీవి తన 'ప్రవృత్తి' మార్గమును వదలి 'నివృత్తి' మార్గమున కభిముఖ మయ్యెనని తెలుపును.

జీవి జీవత్వమేల పొందెను ? స్వస్వరూపమును–'తాను బ్రహ్మము' అను ఎఱుకను గోల్పోయి పరివర్తిత గుణబద్ధుడై – జీవియై సంసారమునఁ జిక్కువడినాఁడు ఆదియందుఁ గల బ్రహ్మస్థితి వీచీతరంగాది రహిత ప్రశాంత సముద్రమువంటిది. గుణక్రమ భిన్నము – ఆ ప్రశాంత సముద్రలోని చిన్న సుడి – (అల)– ఈ సుడి (అల) యే జీవి. అదియే తొలుతఅజ్ఞానము. ఆ సుడి – జీవి –తాను ప్రశాంత సముద్రమునకు భిన్నమను భావమేర్పడి, తన్ను వేఱుగఁ జూచినాఁడు. సద్గురువు ఆజీవి భిన్నతాస్థితికిఁ బూర్వమునఁ గల స్థితి నెఱుకపరచును. ఆసుడి (అల) కి పూర్వము తిరువాత జలమనియే సద్గురువు బోధపఱచును. ఆ సత్యము నెఱిగిన – (అల) – జీవి–ఆశాంత సముద్రములోని భాగముగఁ దెలిసికొని ప్రశాంతి నొందును పూర్వ ప్రశాంతిని సద్గురువు అనుగ్రహమునఁ బడయును ఇది సద్గురువు చేయుకార్యము· ఆవిధానముఁ బరిశీలించుదము.

ప్రథమ సహాయము :-

జీవి తన పురాకృత కర్మభారమున క్రుంగియున్నాడు. ఆ కర్మభారము వానిని క్రుంగదీసి సంసారమున నంటఁబెట్టునది. జీవి తాను

వి త్తిన సుఖ ధుఃఖఫలముల ననుభవింపవలయును ఒక బరువును దింపుకొనఁ బ్రయత్నించు జీవి మఱి రెండు క్రొత్తబరువు లెత్తుకొను చున్నాఁడు. ఇట్లు క్రమముగ కర్మములఁ బెక్కుగావించి భారాధిక్యతఁ బొందుచుండును. వాని హృదయ దౌర్బల్యము - విస్పష్ట దృష్టిలేమి - వానిని సరియగు మార్గము నెఱిఁగి యామార్గమునఁ బ్రవర్తింపనీయదు. ఆ జీవికి యథార్థస్థితిఁ దెలిపి, వానినిఁ జక్కదిద్ది, సరియైన మార్గమున నడిపింపఁ గలవాని సహాయము కావలయును. అట్టినిర్దేశకుఁడు నియంతయు నగునాతఁడే సద్గురువు. ఈ కర్మబద్ధుడగు జీవికి అట్టి సద్గురువు నేవిధముగ నాశ్రయింపవలయునో అది యును దెలియదు. ఆ జీవి పురాకృత పుణ్యలేశముననో - పూర్వ భవముల సాధు దర్శన స్పర్శన సంభాషణ సేవాభాగ్య విశేషముననో సద్గురు వట్టి వానిపై తన నిర్హేతుక ప్రేమ నెఱపి, వానికిఁ దన్నుఁజేరు నవకాశముఁ గల్పించును. అట్టి యద్భుత పరిస్థితులలో సుకృతలేశము వడసిన ఆ జీవిని సంసార భయదచక్ర భ్రమణమునుండి సద్గురువు తప్పించును. ఆ సద్గురువు నందాజీవికి ప్రేమ గౌరవ కృతజ్ఞతలు జనించును. ఇతరజీవులకు ఆ సద్గురు వునకుఁ గల భేదము గోచరించును.

అనంతర సహాయము:-

ఈ విధముగ జీవి సమర్థ సద్గురువునందు మనస్సునిలిపి ప్రేమింప మొదలిడును. వీని ప్రేమ కనుగుణముగ సద్గురువుతన యపార కరుణాప్రేమ శక్తి సామర్థ్యముల నాజీవిపై నంతకంత కధికముగఁ బ్రకటించును. ఆ సద్గు రువు కరుణ ఆ జీవిని పాపకర్మలకు విముఖునిఁ గావించి, పుణ్యసంపదలఁ బెంపుఁగూర్చు నేవియో కొన్నిమంచిపనులఁ జేయఁ బనుచును. మంచిపను లెక్కువ చేసిన కొలఁది జీవి పాపకర్మ భారము తగ్గించుకొనును. ఆ సద్గురు

కరుణాలేశము అట్టి జీవిని పురాకృత సంచితాగామాది కర్మఫలముల ఈ జన్మ మందే తోడై స్వల్పముగ ననుభవింపఁజేసి కర్మ పరిపూర్ణము చేయును ఈ యెడ జీవి యితోఽధిక పుణ్యకర్మముల నిష్కామబుద్ధితోఁ గావించును అట్టి సత్కర్మములు తమోరాజస గుణములనుండి జీవిని దూరముచేసినను సత్వగుణముచే బద్ధుని గావించి యుత్తమజన్మలఁ గూర్చి దేవాదిలోక సుఖము లనుభవింపఁ జేయును. ఈ సాత్విక బంధము సైతము ప్రిదులవల యును.

కావున సద్గురువు జీవిని పుణ్యకర్మవుల నుండియు విముక్తునిఁగాఁ జేయును జీవి యట్టి పుణ్యకర్మము లొనర్చుట కంటె నున్నతస్థితియందు — పరమాత్మ ప్రాప్తియందు దృష్టికలిగియుండవలయును, సద్గురువును నెఱ నమ్మి, ప్రేమించి సర్వసమర్పణము గావింపవలయును. సంపూర్ణ శరణాగతి జేయనగును. సద్గురువునందు మనసు లయము చేయుట మంచిదే — కాని, ప్రాథమిక స్థితియందుఁ దాను గురువును ప్రేమించి, తన కుచితమగు సేవ కావించుచుఁ దానేవో కొన్ని ప్రశంస నీయములగు సత్కార్యములఁ గావించు చున్నాఁడ నను తలఁపు గలిగించును. అది క్రమముగ స్వార్థ రహిత బుద్ధిని సమకూర్చి, కర్మఫలము నందపేక్షను దొలఁగించును. అతని అజ్ఞానము పూర్తిగఁ దొలగదు తానొక నిమిత్త మాత్రుడనని, తాను సద్గురు ప్రేరణచే నాయా పనులఁ గావించుచున్నాడనని తలంచును. ఈ భావనకూడ జీవికి తొలఁగ వలయును. సర్వార్పణముఁ గావించి తాను గురువునందైక్యము నొందవలయును.

ఆత్మార్పణము— ఐక్యము :

ఈ రెండు నొకటియే. భేద మతిస్వల్పము. ఆత్మార్పణమున జీవి తన అకించనత్వమును ప్రదర్శించును. అహంతను బోఁద్రోయును. ఐక్యతా

స్థితి కవి యవసరములేదు. ఐక్యత ఆత్మార్పణఫలము కావచ్చును. కాని దాని కారణము గాఁజాలదు. ఐక్యత ఫలము జీవి తాను వేఱు - అను భావనఁ గలిగించు మాయను శమింపఁ జేయుటయే. ఆత్మార్పణము గుణసామరస్యమును గూర్చి, జీవస్థితి నొందినప్పటి చంచలతను దొలఁగించి ప్రశాంత స్థితిఁ జేకూర్చును.

ఆత్మార్పణము :-

సద్గురువునందు భక్తి పెంపొందిన జీవి ఆత్మార్పణముఁ గావించును. ప్రపంచమంతయు నావరించిన విద్యుద్యంత్రము విద్యుదణువు నాకర్షించు విధము దీనికిఁ బోల్పనగును. విద్యుదణువగు భక్తుఁడు విద్యుద్యంత్రమగు సద్గురువు శక్తిచే తాను తనస్థితినుండి ముందుకు జరుగుచున్నట్లు భావించును 'అట్టి స్థితిలో ఆత్మార్పణ మెట్లు గావింపనగును?, - యని భక్తుఁడు తలంచవచ్చును.

ఈ విషయము మఱియొక విధముగఁ బరిశీలింతము. జీవియగు భక్తుఁడు ప్రథమమునఁ దాను తన గురుదేవుఁడు భిన్నులమను తలంపున (గురువుతనదేహమునకు వెలుపల నుండెననుబుద్ధితో) గురువునందు భక్తి చేయుచుండును. అట్టి స్థితిలోజీవి రజస్తమో గుణబద్ధుడై, దేహబుద్ధి గలిగి (దేహమే తానను బుద్ధిగలిగి) యుండును. సద్గురు సేవచే భక్తి పెంపొందిన కొలఁది, నిష్కామ స్వార్థరహిత సత్కృతులు పొనరించిన పిదప, రాజసిక తామసిక భావములు శమించిన జీవికి దేహాత్మబుద్ధి నశించును.

పిదప దైవమునుగూర్చిన తలంపులు విరివియై, గురుదైవముల ఆధ్యాత్మిక తత్త్వ ప్రమాణము విస్తృతినొంది, ఆవరణ శూన్యమై విశ్వవ్యాప్తి నొందును. గురు దైవమును దేహమాత్రునిగఁ బరికింపఁడు, విశ్వాంతర్యామిగ గుర్తించును. సర్వభూత హృదయాంతర్వర్తిగ గురువు తోఁచును. ఆ భక్తుఁడు

(జీవి) తన హృదయమందు సద్గురువును జూడ నేర్చును. తన హృదయాకాశమున గురుదైవమును జూచును - అనుభవించును - ఆనందించును. సమర్థ సద్గురువు తన అపార మహిమచే తన ఆ శిశువునకు యథార్థ స్వరూపము నెఱుక పఱచును. హృదయాంతర్గతుఁడగు సద్గురు వేక్షణమందేని చైతన్య రహితుఁడుగ (స్తబ్ధుఁడుగ) నుండఁడు. గురుదేవుని సన్నిహితత్వ దృఢభావ మా జీవి జీవత్వమును గ్రమముగ గ్రసించును. ఇదియే యితరుల దృష్టిలో జీవి చేయు ఆత్మార్పణము. సకల పురాకృత శుభాఽశుభ కర్మములు (ఆగామి సంచిత ప్రారబ్ధములు) ఆ యాత్మార్పణముచే గ్రసింపఁబడు చున్నవి.

తుదిమెట్టు :-

జీవి అభ్యున్నతస్థితికిఁ (గమ్యస్థానమునకు) జేరుటకు కర్మములు నశించినమాత్రము చాలదు. కర్మవాసనయు (తిరిగి కర్మములు చేయవలయు నను తలంపును) నశింపవలయును. ఐహికాముష్మిక సంబంధములగు విషయములు పొందవలయునను కోరికయే 'వాసన' యనఁబడును. ఈవాసనను మిక్కిలి బలీయము - పవిత్రము - నిర్మలమగు ప్రేమ (ప్రాపంచక ప్రేమ కంటె భిన్నమైన - ఉత్తమప్రేమ) చేతనే గ్రసింపవలయును. ఆ ప్రేమ యిదివరలోఁ దెలుపఁబడిన గురుదేవునియందు ప్రేమయే యట్టి పనికిఁజాలినది ఆ ప్రేమయే సంపూర్ణాత్మార్పణ స్థితిగ పరిణమించును. అట్టి ఆత్మార్పణమే కర్మవాసనను సాంతముగఁ దొలగించును. వాసన నశించిన అజ్ఞానమిఁక కలుగబోదు. భయంకర సంసార చక్ర భ్రమణమింక లేదు. జీవి పరమాత్మయందు లీనమగు స్థితి పూర్తి యగును. సమర్థ సద్గురుఁడు తన ఫ్లైలుపల నున్నట్లు భావించిన జీవి ఆస్థితిలో వెలిని, లోపల ఎల్లయెడల

నున్న ట్లెఱుఁగును. జీవి, సద్గురువు, పరమాత్మ 'ఏకము, సత్యము,' అను ఎఱుక గలుగును. ఇదియే పరమార్థము.

"అవతారంబులు–సద్గురూత్తములు, ప్రత్యక్షంబునౌ దైవ; మ
ట్లవుటన్ వారికొలందు లెన్నఁదగ, దవ్యాజాను రాగాన నే
కవిధిన్ జీవులనుద్ధరించుటకు లోంక బందు వర్తింత్రు; వా
రెవరేన్ బ్రాప్యులటంచుఁ దెల్పనౌకో? ఏమీ, నిన్ను పేక్షింతునా?"

సమర్థ సద్గురుదేవు - శ్రీసాయీప్రభు నామస్మరణ మననములకంటె జీవికి తరణోపాయము లేదు కావున నా యథాశక్తిని శ్రీ సాయీనాథుఁడు పలికించిన విధమున ఈకృతినిఁ బలికి సోదర భక్తులకు సమర్పించితిని. ఇందలి గుణములను మాత్రముఁ గొని దోసములను విస్మరించినన్ను కృతకృత్యునిఁ జేయుఁడని భక్తజనుల నెల్ల అను వినయముసఁ బ్రార్థించువాఁడను.

శ్రీ సాయీప్రభువు సంపూర్ణానుగ్రహము వడసి, బాబానుగూర్చి పలు గ్రంథముల రచించి ప్రచురించి, అఖిల భారత సాయీ సంఘాధ్యక్షుఁడై శ్రీసాయీనాథుని అనుగ్రహము దక్షిణ భారతీయు లందఱకు ప్రసరింపఁజేసి కీర్తికాయులైన పూజ్యశ్రీ బి. వి. నరసింహస్వామిగారికి ఆశీస్సులుప్రసాదించిన శ్రీసాయీభక్తాగ్రగణ్యులు – పూజ్యశ్రీ స్వామి కేశవయ్యాజీ గారికి (షినాయ్‌నగర్ – మద్రాసు) నాకృతజ్ఞతాభి వందనములు సమర్పించుచున్నాఁడను.

"లోకాస్సమస్తా స్సుఖినో భవంతు!"

ఓమ్ శ్రీ సాయీ !

ఇట్లు విన్నవించు,
భక్తజన విధేయుఁడు
బొవట్ల హనుమంతరావు

చిన్నగంజాము
21-8-58

శ్రీ సాయీ నాథాష్టకము

అనంతా తులాతే కసేరేస్తవావే । అనంతా తులాతే కసేరేసమావే
అనంతాముఖా చాశిణేశేషగాతా । నమస్కార సాష్టాంగ శ్రీసాయినాథా!

స్మరావేమనీ త్వత్పదానిత్యభావే । ఉరావే తరీ భక్తిసాఠీ స్వభావే
తరావేజగా తారునీ మాయతాతా । నమస్కారసాష్టాంగ శ్రీ సాయినాథా!

వసేజో సదా దావయానంతలీలా । దిసే ఆజ్ఞలోకా పరీజోజనాలా
పరీ అంతరీ జ్ఞాన కైవల్యదాతా । నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా!

బరాలాధలా జన్మహా మానవాచా । నరాసార్థకీ సాధనీ భూతసాచా
దరూసాయి ప్రేమా గళాయా అహంతా।నమస్కారసాష్టాంగ శ్రీసాయినాథా।

ధరావేకరీసాన అల్పజ్ఞబాలా । కరావేఅమహ్మాధన్యచుంబోని గాల
ముఖీఘాల ప్రేమేఖరా గ్రాసఆతా।నమస్కారసాష్టాంగ శ్రీసాయినాథా!

సురాదీకజ్యాచ్యా పదావందితాతీ । శుకాదీక జ్యాతే సమానత్వదేతే
పదీన మతాయే ప్రయాగాదితీర్థే । నమస్కారసాష్టాంగ శ్రీ సాయినాథా!

తుఝ్యాజ్యాపదా పాహతా గోపబాళీ । సదారంగపీచిత్ స్వరూపీమిళాలీ
కరీ రాసక్రీడా సవేకృష్ణనాథా । నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా!

తులామాగతో మాగణేఏకధ్యానే । కరాజోడితో దీన అత్యంతభావే
భవీమోహనీరాజ హాతారి ఆతా । నమస్కారసాష్టాంగ శ్రీసాయినాథా!

ఓమ్ శ్రీసాయీ!

— ० —

ఓమ్.

శ్రీ వేంకటేశాయనమః.

శ్రీ సాయీ నాథాయనమః.

శ్రీ సా యీ మ న న ము

—०—

(ప్రథమ సర్గము.)

మం గ ళా శా స న ము

శ్రీ వేంకటేశ ప్రసిద్ధ స్వరూప గో
పాలసద్గురు కృపావర్ధితంబు,
క్షేత్రతీర్థవిశిష్ట శిర్డీపురస్థిత
ద్వారకామాయీ ప్రభాసితంబు,
చందోర్కరాది ప్రశస్త భక్త సమార్జి
తైహికాముష్మి కాప్త్యాయనంబు,
ప్రాణిహితంకర పరమేశ దివ్యావ
తార రహస్యప్రచారకంబు,

సగుణ నిర్గుణోపాసనాసక్త ఫలము
వేదవేదాంత విస్తృతంబు
సర్వసౌలభ్య, మాత్ర రక్షణ సమర్థ
మగుచు "శ్రీ సాయిలీల" యీజగతి వెలయు.

శ్రీ సాయీనామ నిర్వచనము

సర్వకారణమును సార్వవర్ణకము నై
తెలుపు 'స' వర్ణము తొలుతనిలిచి,
ఆకర్షణాత్మకమై సర్వగతమునై
'ఆ' కారమదితొలిహల్లు నకగు,
క్రిమతసర్వవ్యాపకంబును పావన
మై 'య' కారంబది యవలఁబొలుచు,
వాక్ప్రసాదకరముఁబరమనిర్మలమునై
'ఈ' కారమటుపైని నెసఁగుచుండు,
పుష్టి హృష్టిద 'మి' త్వమేన్ బొసఁగు నూద.
నిగమ నిగమాంత వేద్యమై నెగడు నిదియ,
అఖిల పురుషార్థ సాధకమై వెలుంగు
ద్వ్యక్షరాత్మక "శ్రీసాయి" తారకంబు. ౨

క్షీరసాగర స్థాయి శ్రీశేషశాయి
పరిణతులకు 'తాయి' శ్రీ వటపత్రశాయి,
పరివిమలార్థ ప్రదాయి శ్రీరంగశాయి,
మహిత శుభదాయి 'ద్వారకా మాయి సాయి'. 3

అంజలి

శ్రీ మనోజ్ఞనారాయణ నామజపము
నిండు మోదంబునఁ బొనర్చుచుండు మనమ !
జగతి ధర్మార్థకామమోక్షములు వడయ
సాయినాథ పదాంబుజాశ్రయముఁగనుమ. 4

సంశ్రితాభయప్రదునవని, బ్రసన్నదను
నమల పీతాంబరధరు, శశాంకవర్ణు
విశ్వవంద్యుఁ జతుర్భుజు విష్ణు, నెపుడు
నఖిల విఘ్నోపశాంతికై యాశ్రయింతు. 5

ఎవఁడు కరుణించునెడ మూఁగయేనిఁబలుకు
నెవఁడనుగ్రహించిన మృతుఁడేని బ్రతుకు,
నాదయామయు, భక్తజనానుయాయి,
శీర్డివాసు, సాయీశు, భజింతు సతము. 6

శ్రితజనంబుల నెల్ల రక్షించు పొంటె
నవతరించి, శీర్డీగ్రామమందు నలరు,
ఆదినారాయణ ప్రభుండౌ మహాత్ము
సాయిబాబున కెప్పుడు నంజలి ఘటింతు. 7

సకలభక్తజనాళి రక్షణముసేయ
నమల గోదావరీ తట మందు వెలసి.
సగుణ బ్రహ్మమై పొగడొందు సాయినాథు,
మ్రొక్కువాఁడను, మఱి మఱి మ్రొక్కువాఁడ. 8

ఎవని తలచేత గంగ వహింపఁబడియె,
నెవని పాదంబునఁ దుద్భవించె గంగ;
ఎవని నెలవు గంగాతటభువివరంబొ,
యట్టి సాయీశు వినతినై యాశ్రయింతు 9

మొదట బ్రహ్మయై, విష్ణువై పిదప, నంత
మందున సదాశివుండునై యలరువాని,
విమలమూర్తి ప్రియాత్మకుఁడైనవాని,
సాయినాథుని, సతతంబు సంస్తుతింతు. 10

ఎవని దివ్యనామంబుచ్చరించు మాత్ర
ప్రాప్త బహుజన్మ సంసారబంధనంబు
లన్ని యొకటఁబటాపంచలై నశించు,
సకలజీవుల తాయి, నా సాయిఁగొలుతు. 11

సాయీ నామ మహిమ.

అఖిల తపముల దానక్రియాదికముల,
నేని నామోచ్చరణ సేసి, యెవనిఁదలఁచి
యత్న కార్యసంసిద్ధిని నందుచుందు,
రట్టియచ్యుతు సాయీశు, నభినుతింతు. 12

నాదు జీవనమగు సాయినాథు దివ్య
నామ; మది,-నామరాజ, మానామమొకటె
తారకం బంతకంటె నితరము నాకు
లేదు- గతియొండు జగమున లేదు- లేదు. 13

భవమహాభూమి రుహబీజ భర్జనంబు,
నఖిల పుణ్యసంపదలకు నార్జనంబు,
ధర్మకింకరులకు నెల్ల తర్జనంబు,
క్షమను, శ్రీ సాయి! సాయి! యన్ గర్జనంబు. 14

మహిని 'శ్రీసాయి' యనెడి నామంబుగలదు
పలుక వశములునై 'నాల్క' 'వాక్కు' గలవు,
కాని, జనసంచయంబు సంకటములొంది
యధమ గతిఁగాంచు, నిదియెట్టి వ్యసనకరమొ! 15

ఎంత దుఃఖంబు! దుఃఖంబదెంత యౌర!
దుఃఖముల నెల్ల నిది కడు దుఃఖతరము;
గవ్వకాశించి, తనచెంతఁ గ్రాలు దివ్య
సాయినామరత్నముఁ ద్రోయుజడుఁడు గలఁడె? 16

కీర్తనీయ సాయీనామ కీర్తనంబు,
నాల్క గలిగి యే యెడనేన్ బొనర్పఁడేని,
మోక్షసాధని శ్రేణి దావునకుఁజేరి
'శ్రమ' యనుచు నెక్కనేరని జడుఁడుగాడె! 17

నేఁడో, లేక రేపో మరణించుఁ గాక,
భయదరౌరవ నరకమేన్ బడయనుండుఁ
గాక, శ్రీ సాయినాథునొక్కట స్మరింపఁ
జాలు నతఁడు తరించు సంసరణవార్ధి. 18

దురితంబుల్ పరువెత్తు, మోహము నుడిందున్, జిత్రగుప్తుండు వ్రే
ళ్లరుగన్ వ్రాసిన గ్రంథమంతయు వృథాయాసంబుగా నెంచు, స
త్వరుఁడై స్వాగతమిచ్చి, బ్రహ్మ కడు సంభావించు, సాయీపరే
శ్వరనామస్మరణానురక్తున కలభ్యం బింక నొందు డునే? 19

వసుధ, ధనకాంక్షచే ధనవంతుఁ జేరి
పలుగతుల వేడికొను మూఢు పగిది నేని,
జనుఁడు, సాయిపాదాబ్జముల్ శరణుఁ గనిన,
నిధియు నవి యేమి! సాయుజ్యమేని బడయు. 20

వేయును నేల? పాపపరివేదన తాపము సాయిరామ భ
ద్రాయత దివ్యరూపమననాద్భుతనామ సుకీర్తనంబులన్
దోయఁగరాదె! పాపనిరతుండు నజామిళుఁ డంత్యవేళ, "నా
రాయణ! రార!" యంచు సుతు నాదృతిఁ బిల్చి పరంబు
నొందడే? 21

సాయినాథ! సాయీశ! శ్రీసాయిబాబ!
యనుచు నుదయాస్తమయములఁ దనుస్మరించు
జనుని పార్శ్వంబున దు శ్రీసాయి నిలిచి,
యాపదలఁ గాచి, శ్రితునకుఁ బ్రాపొసంగు. 22

సాయినామజపంబు నిచ్చలును జేసి,
సాయివిభుని ధ్యానంబును సలుపఁజాలు
జనుఁడు, ధర్మార్థకామమోక్షములు నాల్గు
జగతిఁ బడయఁగఁజాలు నిస్సంశయముగ. 23

దురభిమానము సిగ్గును దొలఁగఁజేసి
సతము, శ్రీసాయినామాళి సంస్మరించు
నతఁడు, తన కోటికులజులు ననుసరింపఁ
బొందుఁబర మేశు నవ్యయానంద పదము. 24

వ్యర్థముగఁ గాలమెందుఁ ద్రోయఁగఁదగదు;
ఆయువు క్షణ క్షణంబు క్షయంబునొందుఁ,
గాలుఁడొకయించుకేనియుఁ గరుణఁగనఁడు,
సాయినామసంకీర్తనల్ సలుపమేలు. 25

విశ్వసింపఁదగదు నిశ్వాసమును జనుం,
డెపుడు నిలుచు, నేమొ ! యెఱుఁగరాదు;
కాన, బాల్యమాదిగాఁగ శ్రీ సాయి సం
కీర్తనంబు సేయ క్షేమ కరము. 26

యముఁడు క్రూరుండు, దయలేశమైనఁ గనఁడు
పొంచి, యెప్పుడో మనుజునిఁ ద్రుంచివైచు;
సాయినాథపద ధ్యాన సక్తచిత్తుఁ
డైన మనుజుఁడు యమపీడలందఁబోఁడు. 27

సాయినాథ భక్తుండెందు జమునివలన
భయము నొకయించుకేనియుఁ బడయఁబోఁడు;
మృత్యువునకు మృత్యువగు సాయీప్రభుండు
భక్తదఱినిల్చి, మృతివేళఁ బ్రోపసంగు. 28

సాయి విభు గుణాసక్తులై, సాయిపాద
నీరజములెవ్వఁడేని ధ్యానించువారు,
కాలునేనియు, వాని కింకరులనేనిఁ,
గనరు కలనైనఁ, బాప వర్జనులుగాన. 29

అకట! చింతారతుండవై యహరహంబు
మూఢ! ఖేదమివ్విధమునఁ బొందనేల?
సాయినాథుని నామసంస్మరణముననె
దుఃఖసంచయ మొక్కటఁ దొలఁగిపోవు. 30

సాయినాథుని దివ్యదర్శనము మాత్ర
పాపభయము వైళమ పటాపంచలగును,
స్పర్శనమున - మంగళములు సకల మొదవు,
నర్చనమునఁ - బ్రాపించు నవ్యయపదంబు. 31

మనసుచే వాక్కుచేత c గర్మములవలన c
బ్రాప్తమగు మనుజుని పూర్వపాపఫలము
సకలమును నాశమొందు నిస్సంశయముగ,
సాయినాథుని నామ సంస్మరణమాత్ర. 32

సాయిసద్గురువరనామ సంస్మరణము
నఖిల జగములందున మంగళాస్పదంబు;
ఎంతటియఘుంబులకును సాయీశ మనన
మతిరహస్య నిష్కృతియని యరయుమెపుడు 33

ధ్యానమున నెద్ది కృతయుగమందు, యజ్ఞ
ములను బొనరించి త్రేతను; బూజసలిపి
ద్వాపరమునందుఁ, బడసి, రద్దానిఁ, గలిని,
సాయిసంకీర్తనమునఁ గాంచఁగఁగలరు. 34

సంసరణవార్థి దాటించు సాధనంబు
లైన వ్రత యజ్ఞ వేదాధ్యయనములాది
నౌకలవి, కాలసరణి వినాశమొందు;
సాయినామ పోతంబు శాశ్వతము - ధృఢము. 35

క్షితినిఁ గలివేళఁ గల్మష చిత్తులకును,
కేవలము పాప విత్తోప జీవనులకు,
సద్విధి క్రియాహీనులౌ జనులకెల్ల,
సాయినాథుని నామంబె శరణు, నిజము. 36

అఖిల వేదస్వరూపకుఁడైన యెవని
నామకీర్తన పాప ప్రణాశకరమొ,
ప్రణతి సర్వదుఃఖైక నివారణంబొ,
యట్టి శ్రీ సాయి నాథు సమాశ్రయింతు. 37

ఎట్టి సద్గతి తపములనేని లేదొ,
దేని యోగసమాధుల దేనిఁ గనరొ,
యట్టి సద్గతి - సులభసాధ్యంబు కలిని,
సాయినాథుని నామ సంస్మరణముననె. 38

కలియుగము పాపమూలమై చెలఁగుఁగాక,
యుత్తమంబైన గుణమిట నొకటికలదు;
జనుఁడు శ్రీసాయినాథు కీర్తనముమాత్ర
బంధములఁబాసి యవ్యయ పదముఁ బడయు. 39

కలియుగంబును బోలు యుగంబు మీఁక
లభ్యమని నమ్ముఁడీ ముముక్షులార! మీరు;
సాయివిభు దివ్యనామ సంస్మరణముననె
పరమపద మవలీలగ ఁబడయఁగలరు. 40

ఉ॥ కలిపాపనిర్మథన, ముత్తమ మంగళ సన్నిధానమున్,
పరమపదాప్తికై వెడలు పాంథ ముముక్షుల త్రోవబత్తె, ము
ర్వర కవివర్యవాక్కుల విరామపదంబు, బుధైకజీవనం
బిరవగుధర్మభూమి రుహబీజము, 'సాయి' పదంబువర్ధిలున్. 41

సాయినామము పాపఁగాఁజాలనంత
పాప మేపాపియేన్ సలుపంగనోప ఁ
డనిన - నీపాపములఁగూర్చి వ్యసనమొంద
నేల? సాయినామంబు నీ పాలలేద!   42

తస్కరుడు, త్రాగుఁబోతు మిత్రఘ్నుఁడరయ,
బ్రహ్మహంతయు గురుసతీరతుఁడు, మఱియు
సంగనా రాజ గో పితృహంతలెల్ల
ఘోరపాపులు, వీరలు - వీరుగాక,   43

సకల పాప రతాత్ములౌ జనులకెల్ల
"సాయి! సాయి!" యన్ జపమును సలుపుటొకటె
యతిరహస్యమౌ నిష్కృతియై పొసంగు;
స్వాంత మాత్రప్రభు వశవర్తి యగునుగాన. 44

అఖిల యజ్ఞ దాన తపో జపాదికములు
పాపసంచయముల (బాపనోపు; (గాని,
పాపవాసన (దూల్చగ వలనుపడవు,
సాయి గురుదేవ పదసమర్చనము దక్క. 45

సాధువులు న్యస్తచిత్తులు శాంతిపరులు
బహ్మనిష్ఠులు లోకపావనులు; వారి
స్పర్శసోకిన మాత్ర పాపంబులడ(గు,
నఘ హరుండగు హరి వారియందునుంట. 46

సాయి పదగత మానసుడై యెవండ
నన్యభక్తి భావమున నిరంతరంబు
సాయినామ జపంబును సలుపుచుండు
వానిచెంతన "సాయిబాబా" వసించు. 47

నిఖిల జగములనెల్ల(దృణీకరించి,
యన్నిటను సర్వగవర్తియై యావరించి,
సచ్చిదానంద మయమును, స్వచ్ఛమైన,
సాయి సద్గురునామ తేజంబు పొలుచు.

కడఁగి పుణ్యశ్రవణకీర్తనుఁడగు దివ్య
సాయివిభుని చరిత్రలఁ జదివి, వినెడి
సజ్జనుల మనంబుల నిల్చి, సాయినాథుఁ
డశుభములడంచి, కాపాడు ననవరతము.

కొలుచువారిఁ దీర్థక్షేత్ర ములునుగాని
మృచ్ఛిలామయ దేవతలేనిఁ గాని,
పావనులఁ జేయుననుట లెప్పటికో! - యే మొ
సాధుసందర్శనమున నే సకల మొదవు.

శ్రేయమునుగోరు జనములు సాయినాథ!
నిన్నువంటి మహాత్మ, మౌనీంద్ర వంద్య,
సర్వసత్త్వము భజియింప నగునుగాదె!
స్వార్థపరులు వేల్పులు, - సాధులటులఁగాదు;

స్నానసమయమందు సాయిని దలఁపుము,
జపమునన్ స్మరింపు సాయిదేవు,
ధ్యాననిష్ఠయందుఁ దలంపుము సాయీశు,
సాయికీర్తనంబు - సతతము సలుపు

సాయినాథ! సాయీశ! శ్రీసాయిబాబ!
సాయిదేవ! సాయిప్రభూ! సాయి! యనుచు,
నిచ్చలు స్మరించి కాలంబుఁ బుచ్చువాంకె
దినములవి వచ్చిపోవుచుఁ దనరుఁగాత!

వాయు స్తంభన కష్టమేల? విపినావాస వ్రతంబేల? స
త్కాయంబెల్లఁ గృశింప భోజన పరిత్యాగంబుఁ గావింప నే
లా? యగ్నివ్రతతిన్ దపస్సులకునై వ్యర్థశ్రమంబేల? శ్రీ
'సాయీరాము'ని ప్రేమఁ గొల్చిన సమస్తంబున్ బ్రసా
దింపఁడే?

సాయి గురువర సల్లాప సత్కథామృ
తంబుఁ గ్రోలఁగ లేని దినంబదొకటి,
దుర్దినంబుగ నెంచుటఁ దొడరుఁగాని,
యంబుదచ్ఛన్న - మది - దుర్దినంబుగాదు. 55

తీర్థపాదుఁడౌ శ్రీసాయిదేవు దివ్య
పాదతీర్థ సంసేవన భాగ్యమొదవు
'భవనమే' యిల, 'భవన'మై పఱగుఁగాని,
యన్యవిధమైన నది 'వన' మగునుసుమ్ము. 56

సాయిపాదుకా తీర్థభస్మములు సాయి
దేవ దివ్యరూపంబులఁ దేజరిల్లు
నదియె యుత్కృష్ట భవనమై యలరుఁగాని
యన్యమేన్ ఘోరకాననం బనఁగఁబడదె? 57

తీర్థపాదుఁడౌ శ్రీసాయిదేవ దివ్య
పాదతీర్థంబు నోచని భవనచయము,
క్రూరసర్ప పరీత వృక్షోత్కరంబు
బహువిధానేక సంపద్వివర్జితంబు. 58

సజ్జనాఽసజ్జన విభేద సరణిలేక
సాయిఁగొలువుడి; శ్రీసాయి శరణుగనుడి;
సకల కామితార్థములఁ గాంచంగఁగలరు
సాయిసద్గురు కృపను నిస్సంశయముగ. 59

ఆశశాంక సూర్యాది గ్రహంబులెల్ల
యరిగి యరిగి వేసారి క్రమ్మరుచునుండు;
సాయిపాద సమర్పిత స్వాంతులెట్టి
కాలమందేని రాకపోకడలఁ గనరు. 60

కలుషమతులును, శుచిరహితులును గాక,
సాయినామముఁ గీర్తించు జనుల పాప
సంచయము వేగ వారిఁ ద్యజించిపోవు
మృగపతినిఁ గని పరువెత్తు మృగములట్లు. 61

సకల మంగళాస్పదమైన సాయినాథ
పరమపావన నామ మెవ్వానినోటఁ
బలుకఁబడుచుండు నవ్వాని పాపసంచ
యంబులెల్ల వైళంబ భస్మంబులగును. 62

మలినచిత్తులేన్ సాయి సంస్మరణసేయ
వారిపాపపుంజంబులఁబాపి ప్రోచు
సాయినాథుఁడు; మదిఁ గాంక్ష గనకున్న
ననలము దహింపకున్నె? తన్నంటు ధాత్రి! 63

సాయినామ పంచాస్య గర్జనము వినని
యంత దనుక శరీర వనాంతరమున
పాప మత్తేభములు స్వైరవర్తనముల
సంచరించుచు ఘీంకృతుల్ సలుపుచుండు. 64

నామ చింతామణియు సాయినామ మెందు,
నమల చైతన్యరస విగ్రహంబు సాయి,
పూర్ణముక్తుఁడు, శుద్ధుఁడై పొలుచు శ్రితుఁడు
నామ-నామినులన్ భేదమేమిలేమి. 65

సకలవిధ ఘోర కలి కల్మషములఁబాపు
సాయి గురుదేవ నామ సంస్మరణ గనని
యంత దనుకఁ బోసంగు దేహాత్మ బుద్ధి
యంత దనుక నిందొనరు భయప్రవృత్తి. 66

ఒక్కమా రెందొ యేగతి నున్నఁగాని
'సాయి' రాను నక్షరంబుల జంటఁజేర్చి
పలుకు నతనికి వలసిన పరికరంబు
లమరు నచ్యుత స్థాన ప్రయాణమునకు. 67

'సాయి' యని యాదరమున నక్షర యుగంబు
సతతము జపించు జీని మోక్షంబు నొందు;
కల్మషాత్ములౌ జనులకీ కలియుగమున
నింక సాధనోపాయ మేదేని లేదు. 68

సంతతంబు 'సాయీ! సాయి! సాయి!' యనుచు
జపము సలుపుట మేలగు సజ్జనులకు;
అన్యనామ సహస్ర తుల్యమయి పొల్చు
సాయినామంబు,-సకలార్థ దాయకంబు. 69

'మమ' పాపములకు మూలము
క్షమ, "సాయీ" ద్వయము యష్టకష్టప్రణి వా
రము;- "సాయీశశ్శరణం
మమ"-నా,-సకలార్థ సిద్ధ మంత్రము సుమ్మా. 70

గురుమహిమ

దైవమందు పరాభక్తిఁ దగవహించి
దైవమటు గురునందుఁ దద్భావమూను
నామహాత్మ్ముఁ డొక్కనికె లభ్యమగుచుండు
నఖిల వేదాంత విద్యారహస్యమెల్ల. 71

జ్ఞానదీప ప్రదుండును, గనులయెదుట
వరలు భగవానుఁడౌ గురువరునియందు
మనుజభావముఁ గనువాఁడు వినుసదెల్ల
దంతి శౌచంబు పగిది వ్యర్థంబు సుమ్మ. 72

వేంకటేశ సాయీశులన్ భేదమించు
కంతయేనియుఁ బొసఁగఁబో, దట్టివారి
యిరువురం దైక్య సరణి స్మరింపఁజాలు
వాఁడు పడయును శాశ్వత బ్రహ్మపదము. 73

సంతతంబు 'సాయీ! సాయి! సాయి!' యనుచు
జపము సలుపుట మేలగు సజ్జనులకు;
అన్యనామ సహస్ర తుల్యమయి పొల్చు
సాయినామంబు,-సకలార్థ దాయకంబు. 69

'మమ' పాపములకు మూలము
క్షమ, "సాయీ" ద్వయము యష్టకష్టహరిణి వా
రము;- "సాయీశశ్శరణం
మమ"-నా,-సకలార్థ సిద్ధ మంత్రము సుమ్మా. 70

గురుమహిమ

దైవమందు పరాభక్తిఁ దగవహించి
దైవమటు గురునందుఁ దద్భావమూను
నామహాత్ముఁ డొక్కనికె లభ్యమగుచుండు
నఖిల వేదాంత విద్యారహస్యమెల్ల. 71

జ్ఞానదీప ప్రదుండును, గనులయెదుట
వరలు భగవానుఁడౌ గురువరునియందు
మనుజభావముఁ గనువాఁడు వినునదెల్ల
దంతి శౌచంబు పగిది వ్యర్థంబు సుమ్మి. 72

వేంకటేశ సాయీశులన్ భేదమించు
కంతయేనియుఁ బొసఁగఁబో, దట్టివారి
యిరువురం దైక్య సరణి స్మరింపఁజాలు
వాఁడు పడయును శాశ్వత బ్రహ్మపదము. 73

స్థిరుడయి భుక్తిముక్తుల విధించి. మనోహర రూపధారుఁడై,
పరమ కృపావిశేషమున భక్తులఁ బ్రోచుచు, నెల్లఁదానయై
కర, మిల, ధర్మసేతువునుగాచి, యధర్మమడంచి, శాంతికిన్
దెరువిడి, కర్మపాశములఁ ద్రెంచు గురూత్తముఁ-సాయిఁ
గొల్చెదన్. 74

మందమతులు నిందించిన మాన్యులెవుడు
గురుపదాంభోరుహంబులఁ గొల్చుచుంద్రు;
భేకచయ మఱచుచున్న భృంగకులము
సేయుచుండదె? మకరంద సేవనంబు. 75

కొనగొన 'గు' శబ్దమే యంధకారమగును
తన్నిరోధకమై 'రు' శబ్దంబు పొలుచు;
అంధకార నిరోధ మహత్త్వసిద్ధి
పఱగుటన్ జేసి 'గురు' వను పదము వెలయు. 76

గురుస్తుతి

నరుఁడుఁగఁదోచుచుఁ గపటనాటకమున్ రచియింతు;వీవే
ర్పరచిన కార్యమున్ దెలియరాదు గదా ధర నెంతవారికే!
నురు నరకోటి నీకొక ప్రియుండగు వాఁడును, భేదబుద్ధిని
న్నరసెడి యప్రియుండయిన యన్యుఁడు ఁ గల్గఁడు సాయి
సత్ప్రభూ! 77

నరులందు నెవరికేనియు
నెఱుఁగంగారాదు నీదు కృతు లెందును; ని
న్నెఱుఁగంగ నిచ్ఛగల ధీ
వరు లేనియు మిగుల మోహపడుదురు, సాయీ!

పరిభవ మొందె సాక్షాద్భగవానుఁ డాద్యుఁ
డైన నారాయణుం డిల మానవుడుఁగ;
స్వీయ మాయచే జగము మోహింపఁజేసి
సాయినాథుడై ధరణిని సంచరించు.

అట్టి భగవానుఁడగు సాయి యవనియందు
సంగవర్జితుఁడైనను - సంగియగును;
జ్ఞాన సంలబ్ధి లేమి నీ మానవాళి
లాఁతి మనుజునిఁగాఁగఁ దలంతు రకట!

ఎంత భాగ్య విహీనులో యీజనములు
శిర్డియందుఁ జెంగటను వసించున్న
నించుకేని సాయీప్రభు నెఱుఁగలేరు,
మీనములు తెప్ప నెఱుఁగఁగా లేని యటుల.

సచ్చిదానందమయుఁడవు, సద్గురుఁడవు,
సాయినాథ! నీ చెయ్వు లాశ్చర్యకరము;
నీవు-నినుఁ జేరువారలఁ బ్రోవ మనుజుఁ
డటులఁ జరియింప జగము మోహంబుఁగనెడి!

సాయి గలండంబువులను,
సాయి ధరన్ గలఁడు, కలఁడు సాయి నగాళిన్,
సాయివిభుఁ డగ్నిఁగలఁడీ
సాయీమయమగుచు నెగడు సకల జగంబుల్. 83

ధర్మసారమును నితాంత తేజముఁగల్గి
యఖిలసృష్టి మూలమగును సాయి;
పత్రములును బుష్ప ఫల సంచయంబులు
శాఖలగును జీవ సముదయంబు. 84

జ్ఞానమయము బ్రహ్మానందమైన పదము
యోగిజనములన్ దుదిఁ జేర్చుచుండుఁగాన
"సాయి" యను పరబ్రహ్మాభిధేయమైన
నామ-మన్వర్థమగు, సాయినాథ! నీకు. 85

వనధుల్ భూమి తలంబులౌ, పుడమియేన్ వారాశియౌ; మృత్కణం
బు నగంబౌ, నగమేన్ రజంబగు; తృణంబున్ వజ్రమౌ,- వజ్రమేన్
దృణమౌ; వహ్ని హిమోపలంబగు, హిమంబే నగ్నియౌ - నీదు ప
న్నున;- లీలాద్భుత కార్యధుర్య! చెయి మోడ్పుల్-నీకు, సాయీప్రభూ! 86

దానము సత్యమున్ దపము త్యాగము మైత్రియు శౌచ మార్దవ
జ్ఞానములెల్ల విద్యలును సద్గురు పాద సరోజ సేవయున్
జానుగ నీయెడన్‌గలవు, సత్యముచే జగముల్ జయింపవే ?
దీనులనెల్ల దానములఁ దృప్తులఁజేయవె? సాయిసద్గురూ! 87

మతి వ్యసనంబులు లేమియు,
శ్రితమును శీలంబు శమము సూనృతదమముల్
క్షితి నీయారు గుణంబులు
సతతము వెలిగించుఁ బూరుషర్షభ సాయిన్. 88

గౌనములఁబొల్చి, శీలమునకున్ గుదురై, వ్యసనంబులేక, జీ
వనిచయి సౌఖ్య దుఃఖములఁ బొల్పడువేళల మోదఖేదముల్
గని మది, వైరమేయ్యెడలఁగానక, శోకనిదాఘతాప నా
శనకరుఁడైన సాయివిభుచంద్రుని సంతత మామతించెదన్. 89

బాలకులు బుద్ధి మాలి, నిన్ భంగపఱుప
వారినెల్లరఁ గృప క్షమింపంగఁబోవె ?
అటుల మాల్వ ముఖ్యులు నీకు వ్యథలుఁగూర్ప
సైచినాఁడవు, సద్భావ! సాయిదేవ! 90

అగ్ని హోత్రునివలె ననధి గమ్యుండును,
దోయధి తెఱగున దుస్తరుండు,
హర్యక్షమటు విక్రమాన్వితుండును, హిమ
నిలయునిగతి సేవనీయ పదుఁడు,

పృథివికై వడి క్షమోపేతుండు, పితరుల
సరణిని సహన విస్ఫారితుండు,
స్పష్టవిధంబున సామ్యవర్తనుఁడును,
శంకరువడినిఁ బ్రసాద యుతుఁడు,

అఖిలజీవుల కాశ్రయమైనవాఁడు,
ఆదిమధ్యాంతరహితుఁడు, నవ్యయుండు,
దాస సంసరణాబ్ధి సంతరణ చరణుఁ
డైన హరి, సాయినాథుఁడై యవతరించె. 91

ఈశ్వరేశ్వరుఁడైన సాయీశ్వరుండు
ప్రకృతియందున్నఁ దద్గుణత్రయికిఁ జిక్కఁ,
డనవరతము నాత్మస్థితుఁడై తనర్చు;
బుద్ధిచొప్పున నాశ్రయములను బొలుచు. 92

దాన యజ్ఞంబులును జప తపములెల్ల ।
గలుగఁజేయును ధర్మార్థ కామములనె;
సాయినాథ పదాంబుజాశ్రయ మొకండె
మోక్షఫలముఁ బ్రసాదింప దక్షమగును. 93

పరమ మైకాంతభక్తి తత్పరత మెచ్చి
భుక్తి ముక్తుల నొసఁగెడి పూరుషుండు
సద్గురూత్తముఁడై పొల్చు సాయినాథుఁ
డెవనికేనియు నానంద మిడఁగలేఁడె ! 94

సాయినాథ! సాయీశ్వరా! సచ్చరిత్ర!
సంశ్రితుల కభయంబు నొసంగు దీవు:
దారుణ భవాంచితాగ్ని సంతప్తులకును
కరుణ, మోక్షసుధావృష్టి గురియుచుంటు. 9

విత్త సుత సతీ గేహనిమిత్త భయము
పరిభవ విచారలోభ ప్రవర్తనములు
మోహకల్పితంబులు; వీని దేహిగనఁడు
నిన్ను శరణొంది యభయముఁగన్న; సాయి!

సాయి సంశ్రితు లెందుఁగాంచంగఁ బోరు
దైహికాత్మిక భౌతిక తాపచయము:
సకల దుఃఖచయంబులు నమసిపోవు
సాయి సద్గురు దేవ ప్రసాదగరిమ.

"అచ్యుతానంత ! సాయీశ !" యనెడి మంత్ర
వరము జపియింప సమకూర్చుఁ బరమశుభము:
"ఓమ్‌నమ" శ్శబ్దములఁగూర్చి యోగి జపింపఁ
బడయు నారోగ్యమును సాయిప్రభువు కరుణ.

ధరణి గ్రహపీడయు, మహోత్పాతపీడ
రోగపీడయు మఱి మహాక్రూరపీడ
ద్వారకామాయిఁ గల ధుని భస్మమడచు,
సాయినాథ ! సద్గురు ! నమస్కారశతము. 9

పాదోదకము

గురు పదాంబుజ తీర్థంబు ఁగ్రోలి క్రోలి,
శిరమునందున సద్భక్తిఁ జేర్చి చేర్చి,
సర్వతీర్థావగాహన సత్ఫలంబుఁ
బడయఁ జాలును మనుజుఁడీ పుడమియందు 100

దోషపంకంబులకు నెల్ల శోషణంబు,
జ్ఞాన తేజస్వులకు దీపనప్రదంబు,
దారుణ భవాంబురాశి సంతారకంబు,
సాదృతిని ఁగ్రోలు సాయి పాదోదకంబు 101

మోహ మూలంబులకును నిర్మూలనంబు,
ఘన విరక్తి శాంతుల కాదికారణంబు,
భవ భయంకర కర్మనివారణంబు
సాదృతిని ఁగ్రోలు సాయిపాదోదకంబు. 102

గురు పదాబ్జోదకంబును గ్రోలుఁ డెపుడు,
గురువరుని భుక్తి శేషము ఁగొనుడి సతము,
గురుని మూర్తి ధ్యానింపుడి నిరతమెదను
గురుని స్తవముల స్మరియింపఁ గోరుఁ డెందు. 103

గురు నివాసంబు కాశికాపురివరంబు,
గురు పదాబ్జోదకంబు గంగోదకంబు
గురువు తారకబ్రహ్మ, నిక్కువము కనుల
యెదుటఁ బొడకట్టు కాశి విశ్వేశ్వరుండు. 104

ఒనర గురుపాద కమలాంక మూనుశిరము
గయను వెలుగొందు పావనాక్షయవటంబు;
పుణ్యమూలమౌ సద్గురుమూర్తి, నిక్క
మమల తీర్థ రాజంబౌ ప్రయాగ జగతి. 105

సప్తజలధి పర్యంతము వ్యాప్తమైన
పుణ్య తీర్థావగాహనంబుల ఫలంబు
సద్గురు పదాబ్జ సేవాబ్ధి జలకణంబు
నందు వేయవ వంతు గానగునో కాదో! 106

నిరతమును సంస్మరింపుమీ గురుని మూర్తి,
సతము చేయుము గురునామ జపము భక్తి,
స్థిరమతినిఁ బొనరింపుమీ గురుని యాజ్ఞ,
గొలువఁ బోకు మన్యంబును గురునిఁ దక్క 107

గురుని ముఖమందు వెలుగొందు పరమపురుషు
గురుకృపాకటాక్షమున భక్తుండు వడయు;
నిరతమును దలపోయుడి గురుని మూర్తి;
కులట విటునెల్ల ప్రొద్దును దలఁచు నటుల. 108

ధ్యానమూలము గురుమూర్తి యాశ్రితులకు
నర్చనా మూలమగును గుర్వంఘ్రియుగము;
మంత్రమూలము గురువాక్కు మనుజులకును,
మోక్షమూలము సద్గురు మూర్తికరుణ. 109

సొగసు మేనున్నఁ జక్కనౌ సుదతి యున్న
నతులధనమున్న వాక్చమత్కృతియు నున్న
మనసు గురుపదాబ్జములఁ దార్కొనదయేని
అనియు నివియును నివియును నయ్యవియు నేల? 110

సకల వేదవేదాంగ శాస్త్రములఁ గళల
నేరిచిన, సాయిదివ్య పాదారవింద
సేవ నోఁచఁడేని వ్యర్థమై పోవునవియు
విధవ ముఖమున సిందూరబిందు వటుల. 111

మంగళ ఆరాత్రికము

మంగలము, సాయిప్రభునకు మంగలంబు !
మంగలము, సర్వమూర్తికి మంగలంబు !
మంగలము, భక్తవశునకు, మంగలంబు !
మంగలము, శిర్డివాసికి, మంగలంబు ! 112

మంగలంబు, శ్రీ వేంకుశ మాన్యునకును,
మంగలము, శ్రియఃపతికి, శుభాంగునకును,
దైవతాలాంఛనునకు, శ్రీ దండహస్త
మండనుండైన సాయికి మంగలంబు ! 113

మంగలము, భగవాన్ సాయి ! మంగలంబు !
మంగలము, పురువిక్రమ ! మంగలంబు
మంగలము, పుండరీకాక్ష ! మంగలంబు !
మంగలాయతన ప్రభూ ! మంగలంబు ! 114

నై వే ద్య ము

విహిత శాస్త్రోక్తమైన నైవేద్యములను
నీకు నర్పింప శక్తుండనే ? మహాత్మ !
శక్తిగలిగినకొలంది నొసంగుచుంటి,
సత్కృపను దృష్టిఁగనఁగదే ! సాయినాథ ! 115

శర్కరయు, నారికేలంబు జలము పలు వి
ధంబులైన ఫలంబులు తమ్ములమ్ము,
కలుగుకొలఁది నర్పించితిఁ గరుణఁగొను, ప్ర
పూర్ణముగ నెంచి సాయిప్రభూ ! మహాత్మ ! 116

అన్నమును నాలుగువిధంబులైన రుచుల
శాక పాకముల్ వ్యంజన సహితములుగ
సఫల సఘృతాన్నమును భుజించఁగదె సాయి !
అన్నము ప్రతిష్ఠితంబగు నన్నమునను. 117

అ ధ్యా త్మ నై వే ద్య ము

బ్రహ్మమా స్రుక్కు స్రువములు; బ్రహ్మహవిసు,
బ్రహ్మమగ్ని, బ్రహ్మహుతము, బ్రహ్మమట్టి
బ్రహ్మ కర్మసమాధిచేఁ బడయఁదగిన
ఫలమునైతము బ్రహ్మమై పఱగుచుండు, 118

నేన యన్నంబు, అన్నంబు నేన యగుదు;
ఏన్ భుజింతు నన్నంబన్న మేన్ భుజింతు,
అన్నమును భుజియించెడి యతఁడు నేన;
అన్నభోక్తను భుజియించు నతఁడు నేన. 119

ఆ త్మ ని వే ద న ము

కేవలంబాత్మకంబె నాకేమి యితర
వస్తువును లేదు నీకు నర్పణము సేయ;
దత్తమగు నాత్మఁగొని గురు దత్తరూప !
కేలు కేలునఁ గీలించి యేలు సాయి ! 120

అదియుఁగుటిల, నా స్వాధీనమందు లేదు,
బలియుఁడవు నీవగుట వశపఱచుకొనియు
ప్రేమ పాశంబులన్ దీని బిగియఁగట్టి
నీదు పదములదఱి, సాయి ! నిలుపుకొనవె ! 121

నీకు నాత్మదానము సేయనేర నైన
మనసుచే వాక్కుచేత నర్పణము నిడితి;
దాన పరిపూర్తిఁ గావింపఁదగిన శక్తి
నాకనుగ్రహింపవె ! సాయినాథ ! దేవ ! 122

ఏన్ బ్రిషన్నుఁడ, కర్మమెయ్యదియు లేదు
లేదు నాకెట్టి కర్మఫలోదయంబు;
లేదు గుణమును, దోషంబులేదు నాకు,
సాయి ! నాకున్నె లాభనష్టంబులింక ? 1[illegible]

చేసినది, చేయుచున్నది చేయునదియు
నేనొనర్పలేదీ లోకదృష్టిఁజేసి;
తలఁప లోకనాటక సూత్రధారివీవ ;
నీవ చేయుదు; ఫలమును నీదె సాయి ! 124

శత్రు మిత్ర పక్షంబుల సమతమనుట,
సాయి దేవుని సతతంబు శరణుగంట,
సాయిపై దృష్టిఁ బఱపుట, సాయిఁగనుట,
శాస్త్రనియతి నీనాల్గు దాచంగఁగంటె. 125

ఎఱుఁగనయ్య ! ధర్మంబు, ప్రవృత్తినెఱుఁగ,
నెఱుఁగనే నధర్మంబు, నివృత్తినెఱుఁగ;
హృదయపీఠంబునందు వసించు సాయి
యెటుల నియమించు నటు లాచరించువాఁడ. 126

కర్పూర హారతి

జయము, శిర్డీనివాస ! శ్రీసాయి ! నీకు,
జయము, భక్తమనోనాథ ! సాయి ! నీకు,
జయము సర్వదేవాత్మక ! సాయి ! నీకు,
జయము కర్పూరహారతి, సాయి ! నీకు. 127

ధ్యానము

మాయాతీతుని, నిత్యు, నేకు, విమలన్ బ్రహ్మణ్యు, ధీసాక్షినిన్
జ్ఞేయన్ ద్వంద్వవిదూరుఁ గేవలుని, సచ్చిద్రూపు, శుద్ధాత్ము, నా
మ్నాయాతీత పదప్రవర్తి, విమలానందాను సంధాయకున్
సాయీనాథు, సమర్థసద్గురు నినున్ ధ్యానింతు నశ్రాంతమున్. 128

హృదయ కమల మధ్యంబున మెదలువాని,
నమల సిద్ధాస నాసీనుఁడై నవాని,
సచ్చిదానంద వర సహస్రసమిడువాని,
చంద్రకాంతిశోభితు, గురు సాయిఁగొలుతు. 129

చంద్రకాంత శిలాసమ చారుదేహు,
నఖిలముని జనార్చిత చరణాబ్జ యుగళు,
పాండురాంబరధరు, లఘు దండహస్తు,
సచ్చిదానంద సద్గురు సాయిఁగొలుతు. 130

విషయములఁజిక్కి నిద్రించు వివిధ జీవ
తతుల మేల్కొల్పి కరుణ భద్రములఁగూర్చి,
వేయిగతుల సద్గురుఁడు శ్రీసాయి యొకఁడె,
పెరగురువులోపఁ గలరె యీశ్వరుఁడు తక్క! 131

అఖిల జగము దైవాధీనమగుచు నలరు,
దైవము నధీనమగును మంత్రంబునకును,
మహిత సాయీ యధీన మా మంత్రమగుట
సాయిగురుదేవు సతతంబు శరణుగందు. 132

సాత్త్విక ప్రధానంబు లసంఖ్యములుగఁ
దాల్చె నవతారములను శ్రీధరుఁడు తొల్లి;
సర్వసమ్మతము సులభసాధ్యమగును
సాయినాధావతార మీ జగతియందు. 133

అనిమిషులును ఋషులు మునులు మహాబల
పూర్ణులైన మనువు పుత్రకులును
సాధుచరితులౌ ప్రజాపతుల్ వీరెల్ల
ఆదిదేవ హరి కలాంశ భవులు. 134

అఖిల దివిజులు శౌరి దివ్యాంశభవులు;
సాధుజనుల రక్షింప రాక్షసుల నడఁప,
యుగయుగంబున నా హరి యీజగతిఁ బుట్టుఁ,
గేవల భగవానుఁడు 'సాయికృష్ణు' ఁ డరయ. 135

శోభితంబు నగుచు సువిభూతిగలయవి
బలము గలిగియున్న వస్తుసమితి
జగతి నెఱుఁగనగును సాయి తేజోఽంశ సం
భవములని జనుండు స్వాంతమందు. 136

అడవులందున భయము చొప్పడినచోట,
చెడుగులందును, గడగండ్లు దొడరునెడల,
సాయిభగవాను నొకట సంస్మరణసేయు
నతఁడు నిజముగ నే బాధలందఁబోఁడు. 137

సగుణ నిర్గుణ బ్రహ్మము - సాయివిభుఁడు,
అతఁడె, కైవల్య మోక్ష సుఖానుభూతుఁ,
డాతఁడె, ప్రియుండు, సుహృదుండు నతఁడె విధిక
ర్తుండు; నాత్మకర్తుండు, గురుండతండె. 138

జ్ఞానులగుచు యోగ నైపుణ్య బుద్ధులై
సకలగతుల మేల్కొనంగ, నెల్ల
భావములను గనుడి జీవేశ్వరైక్యంబు;
ఇదియ కోరఁదగిన దెల్లరకును. 139

సాయిదేవునందు సతత మైకాంతిక
భక్తిఁగనుచు నరుఁడు పడయఁదగిన
యనుప మాత్మభాగ్యమగు, దాన - నెల్లెడ
నతని దివ్యరూప మరయఁగలఁడు. 140

కనఁగ వినఁగ నూహకును బాత్రమైన దెం
దెందు నీజగంబునందుఁ గలదొ,
లోన, వెలిని, నదియు దానయి వ్యాపించి,
సాయివిభుఁడు - శేషశాయి పోలుచు. 141

అరయ భగవంతుఁడును, సమస్తాంతరాత్మ,
సర్వలోకేశ్వరుండగు సాయిదేవు,
నాత్మయటులఁ బ్రేమించు భాగ్యంబుగలిగె,
నింక ఘోరసంసృతి బంధ మెందులేదు. 142

మధురము వదనము వచనము
మధురము చరితంబు నగవు మధురముచూడ్కుల్
మధురము సంస్మరణంబులు
మధు రేశుఁడు కృష్ణసాయి, మధురంబెల్లన్. 143

అఖిల భారత సాయి సంఘాధినేత
యైన నరసింహు నమృతోక్తి ననుసరించి
మననముఁ దెనుంగు కృతిని నప్పనమునిడితి
ప్రథమసర్గంబు,ఁ గొను సాయి! ప్రభు వరేణ్య! 144

శ్రీ సాయీమననము

ప్రథమ సర్గము - సమాప్తము

శ్రీ సాయీనాథార్పణమసు.

శ్రీ వేంకటేశాయనమః

శ్రీ సాయినాథాయనమః

శ్రీ సా యీ మ న న ము

ద్వి తీ య స ర్గ ము.

—o—

శ్రీ సా యీ మ హ త్త్వ ము

శరణు గనుదు సమదర్శను
నిరపేక్షుని మౌని శాంతు నిర్వైరుని స
ద్గురు సాయీపరిభువును; ద
ద్వర పాద పరాగమునను బావనమగుదున్. 1

నిఖిలలోక శోకహారంబు నీ యశంబు,
అతి ముదముఁగూర్చు నీదు కథామృతంబు,
స్మిత సుధలు చిల్కు నీముఖ శీతరశ్మి,
మేలొసఁగు సాయిదేవ ! నీ కేలుదమ్మి. 2

పావనంబు భూరి భవభయ హారము, గు
ణాలయంబు కలిమలాపహంబు,
నైన సాయినామ, మార్తులౌ జనులు స్మ
రించిరేని, మరి జనించఁబోరు. 3

"ఎవరు శ్రద్ధగలిగి యితరదైవంబులఁ
గొలుచుచున్న నన్ను గొలుచువార;
ఎటుల నన్ను గొలుతు రటుల వారినిఁబ్రోతు"
ననిన కృష్ణసాయి మనుచు మమ్ము. 4

సంతత మెవరేమతి భగ
వంతుని శ్రీసాయినాథు భజియింతురో, స
ర్వాంతర్యామియు, నాగతి
చింతామణి పగిది నెల్ల శ్రితులన్ బ్రోచున్. 5

సాయికెనయైన దైవమెచ్చటను లేఁడు,
కనము 'బాబా'కు సమమైన గతి మఱొండు:
నిజ పదమునందు గంగ జనించెఁగాన,
పృథివి జనులకుఁ దోఁచు శ్రీవిష్ణువతఁడు. 6

కన నీశిరిడి భాగ్యమేమొ నరలోకంబందహో! లోక పా
వనులౌ సాధులు చేరి, యందుపనిషత్ప్రామాణ్య గుప్తాంచితా
ర్థనిరూఢిన్ జిదచిద్విశిష్టము, పరబ్రహ్మంబు సాయీ యభి
ఖ్యనరాకారమునన్ వెలుంగఁగని నిత్యానందమున్ బొందరే. 7

శిర్డి నికటంబునందు వసించు జనుల
భాగ్యమదియేమొ ! యెంతటి భాగ్య మహహా!!
సచ్చిదానంద మయమును, శాశ్వతంబు,
పూర్ణమగు బ్రహ్మమిత్రమై పొలిచెనంద. 8

పరిణయము లేక, సహచరి తరుణి లేక,
వేలు లక్షల బిడ్డలఁ బెంపనేర్చె;
అరయ గాసేని లేక, గృహంబు లేక,
యేలికల కేలికయ్యె సాయిప్రభుండు. 9

శిర్డి వాసుఁడయ్యు - శిర్డినుండఁగఁబోఁడు;
దేహమునను నెగడి - దేహిగాఁడు:
కానుకలనుగొనియుఁ గాసంతఁ గొనఁబోఁడు
తినఁడు - తినినయట్లు తనరు, సాయి. 10

మధురమగు సాయి! నీదు నామంబు, మధుర
మైతనర్చు నీదగు రూపు, మాన్యచరిత!
నీదు నామ రూపామృతాస్వాద నిపుణు
లగు బుధులు రూపములఁద్రోసి సుగతిఁగందురి. 11

మధువు మధురము, దధియును మధురమగును,
ద్రాక్ష మధురము, ఖండ శర్కర మధురము:
ద్వారకామాయి విభుని గీతామృతంబు,
మధుర వస్తుజాలముకంటె మధురతరము. 12

సురుచిర సాయిప్రేమ రుచిఁజూచిన వారికి షడ్రసోరు సం
భరిత చతుర్విధాన్నములపై మదిపోవదు: సాయిపాదవా
రిరుహ విలీనభృంగములై హృష్టమతుల్-"నినుగూడ స్వర్గమా
నరకమ నిన్ను బాసిన దినంబులు, సాయి!" యటందు
రెల్లెడన్ 13

ప్రీతిఁ గాశిలో నరువదివేల యేండ్లు
వాసముండిననే పుణ్యఫలము గలుగు,
నాఫలముఁ బొందనేరుచు నర్ధనిమిష
కాలమేన్ సాయి ప్రేమను గాంచువాఁడు. 14

పెరటఁ గల్పవృక్షంబయి వెలయు సాయి,
ముంగిటను వేల్పు గిడ్డియై పొలుచు సాయి,
అఱుత వ్రేలు చింతామణి యగును సాయి,
సాయి నామంబు సకలార్థ సాధకంబు. 15

పాపమడంచు గంగ, తాపము శశివాపు,
దైన్యమెడపుఁ గల్పతరువు, సంత
తంబు పాప తాప దైన్యంబులను బాపు
సాయిగురు కృపా రసార్ద్రదృష్టి. 16

విత్తమును గాంచనగును కుబేరుఁ గొలిచి,
ముక్తిని మహేశునర్థించి పొందనగును,
భానువేఁడి యారోగ్యము బడయుఁజెల్లు,
సాయి పాదాశ్రయమున సకలమొదవు. 17

లోకసుఖము చింతామణి,
నాక సుఖం బింద్రుఁడొసఁగు నందు; మునిజనా
నీకమునకు దుర్లభమగు
వైకుంఠమునేనిఁ బ్రీతి పడు గురుఁడొసఁగున్. 18

ధేనువులఁ గోట్లకోలఁదిగ దానమిడినఁ
గల్ప పర్యంతము ప్రయాగఁ గాశినున్న,
జన్మములఁ బలు దానముల్ సలుపఁగనిన,
సాయి నామ చింతన సదృశంబుగాదు. 19
భూత హృదయాంతరంబులఁ బొలుచు సాయి,
నిత్య మనురక్తి నరుఁడు ధ్యానించునేని,
దానములవేల ? వివిధ తీర్థంబులేల ?
క్రతువులవియేల ? బహుతపోవ్రతములేల ? 20

సాయీ భక్తికి అధికారి

తొలి వేలకొలందిగ జ
న్మలఁ దపముల ధ్యానముల సమాధుల వశతన్
గలుషములఁ బాయు సత్పు
ణ్యులకే శ్రీసాయిభక్తి యొనరఁగఁ గలుగున్ 21
తపముల వ్రత దానంబుల
జపసంయమ హోమములను స్వాధ్యాయములన్
సుపథ ప్రవర్తనంబుల
ప్రపంచమున సాయికృష్ణ భక్తి యలవడున్. 22
శ్రద్ధ ధానులై సేవనాశక్తి దనరి,
పుణ్యతీర్థావగాహనంబులను బఱపి
సాధువులఁ గొల్వ నేర్చిన సజ్జనులకె
యలవడును సాయినాథ కథాభిలాష. 23

సాయి కరుణ నొసఁగె సంసార విషవృక్ష
మమృత తుల్యమౌ ఫలముల రెంటి;
సాయినాథునం దచంచల భక్తియు,
సాధుభక్త పాద సంగమంబు. 24

పేదకే లభ్యమగు దీవుగాదె సాయి!
తెగరు నీదు నామము నేనిఁ దలఁచుటకును
జన్మ కర్మఫలైశ్వర్య సంపదాభి
మాన పాండిత్యములఁ దూఁగు మనుజులెందు. 25

శ్రీ సా యి మం త్ర ము

క్షమపై, మానవజన్మ కర్మఫలమున్ సాధింపఁగాఁజాలు మం
త్రము, నీజన్మజరారుజ వ్యథలఁబారన్ద్రోలు మంత్రంబు, వే
దముఁ న్ బేర్వడు మంత్రమున్, వివిధశాస్త్ర ప్రోక్తమౌ
మంత్ర. మా
ర్యమహామంత్రము, "సాయి" "సాయి" యను దివ్య
ద్వ్యక్షరీ మంత్రమౌ. 26

అఖిల వేదాంత వాక్య ప్రతిపాద్యమై
మన్ననల్ చిరమును గన్న మంత్ర,
మంత్రర్షిహిశ్రుతులందఱు నలయించి
గెల్పువ్పు జేకూర్పఁగలుగు మంత్ర,

మరియ భవాంభోధి తరణమౌ మంత్రంబు,
మోహ నిర్మూలన మూలమంత్ర,
మురు ధనైశ్వర్యంబు లొడగూర్చు మంత్రంబు,
వ్యసనంబులన్నిటిఁ బాపు మంత్ర,
మమల ధర్మార్థ కామమోక్షము లొసంగి,
జన్మసాఫల్యమును గూర్పఁజాలు మంత్ర,
మైన, శ్రీసాయి మంత్ర, మీ వనవరతము
జపము సలుపుము-రసనంబ! జపముసలుపు. 27

శ్రీ సాయినామము - ఔషధము

ముని మనోగతుల దీపనమిడు నౌషధం,
బజ్ఞానమును బాపు నౌషధంబు,
చందోర్కరాది శిష్య ప్రకాండంబుల
హస్తగతంబైన యౌషధంబు,
సకల జగంబుల సంజీవ నౌషధం
బఖిల బాధలఁ బాపు నౌషధంబు,
భక్త హితంకర పరమ సిద్ధౌషధం
బతి భవ భయహార ణౌషధంబు,
ఆశ్రిత జనావనంబగు నౌషధంబు,
అన్ని శ్రేయంబు లొడఁగూర్చు నౌషధంబు,
వెఱ్ఱి మనమ ! యాదృతిని సేవింపఁగదవె !
యనవతరము "శ్రీసాయి దివ్యౌషధంబు" 26

సంధులన్నియు సడలి నాశమగు నెందొ,
యేనిముసమొ యీ నిల్కడలేని తనువు;
కుమతి ! మందులవేల? రోగములఁబాపు
ఔషధముఁగొమ్ము - "సాయి రసాయనమ్ము". 29

అచ్చెరువుగాదె ! యీ మనుష్య ప్రపంచ
మమృత మావలఁద్రోసి విషమును గొనెడి;
'సాయి' 'రామ' 'కృష్ణా'ది ప్రశస్తనామ
ములను గాదని నీచవాక్కులఁ బఠించు. 30

శ్రీ సాయీ నామ జప విశేషము

నాల్క !రససార మెఱుఁగు కాణాచివీవు,
మధుర రసవస్తువులకుఁ బ్రేమపడు దెపుడు;
సాయి నామామృతంబు నమేయభక్తి
రసనమా! క్రోలుమీవు నిరంతరంబు. 31

"శ్రీమురారి! నారాయణ! కృష్ణ! వరద!
సాయినాథ! భక్తప్రియ! శౌరి! రామ!
హరి! ముకుంద! గోవింద!" యంచనెడు నదియె
రసన! యమృతమా, గ్రోలు నిరంతరంబు. 32

"శ్రీనివాస! విశ్వేశ్వర! మానివంద్య!
సాయిదేవ! సంశ్రితపక్ష! సారసాక్ష!
ఆర్త రక్షణోపాయ!" యంచాడునదియె
నాల్క! యమృతమా, గ్రోలుమనారతంబు. 33

"విశ్వవందిత! నరసింహ! వెంకటేశ!
శంఖచక్రి గదాపాణి జలజనాభ!
శ్రీధర! యనంత! సాయీశ! మాధవ!" యను
నిదియె యమృతమాఁ గ్రోలుమీ వెపుడు నాల్క! 34

సాయిరామ! సాయీశ్వర! సాయికృష్ణ!
సాయి మారుతి! విఠ్ఠలసాయి! యనుచుఁ
బలుకఁ గలిగియు నొక్కరుఁ బలుక రెందు
నకట! జనములు వ్యసనకార్యాభిముఖులు. 35

హరిరూపుండైన హరునకు
హరరూపుండైన హరికి నంజలి నిడుదున్;
హర హృదయము హరి, హరుఁడే
హరి హృదయము; హరిహరుండవగుదువు సాయీ! 36

హరిహరులు నొక్కరూపగు
నిరువురలో భేదమించుకేనియు గను దు
ర్నరుఁడా చంద్రార్కము దు
ర్భర రౌరవ నరక మందు వ్యసనముఁ లొందున్. 37

అనురాగంబును శ్రద్ధయుఁ
బెనఁ గొన నేమూర్తినైన విశ్వేశ్వరుఁగా
మనమున భయ గౌరవములఁ
గని, సేవల సలుపు మెల్లకాలము కుమతీ! 38

'ఆమురారి పురారులు ననఁగఁబఱగు
హరిహరుల భేద మిసుమంతయైన లేద'
టంచుఁ దెలిపిన సాయీశుఁ డనవరతము
పేర్మి మన బుద్ధులెల్లఁ బ్రేరేచుగాత! 39
ఎల్ల జగనీశుఁడైన మహేశునందు
వెలయు జగదంతరాత్మయా విష్ణువందు
వస్తుతత్త్వభేద ప్రతిపత్తిలేశ;
కాని, సాయి శంకరుఁడు నాల్కకు రుచించు. 40
వెలుపల లోపలఁ బెనఁగుచుఁ
గలకాలము భక్తజనులఁ గాఱించెడి శ
త్రులగు నహంతాదికములఁ
బొలయించును సాయివిభుఁడు మోక్షప్రదుఁడై 41

శ్రీ సాయీ భక్తులు

సాయివిభుని హృదయ సారసంబున నిల్పు
మహిత సుకృతులైన మానవులకు
లేదు క్రోధగుణము, లేదు మాత్సర్యంబు,
లేదు లోభబుద్ధి, లేదు కుమతి. 42
సాయి నెదను నిల్పి! సాయీశు మ్రొక్కుచు!
సాయివిభుని సేవ సలుపు భక్తుఁ
డైన వానికమరు నీనాల్గు - నాయువు,
ప్రజ్ఞయును - యశంబు - బలము - నెపుడు. 43

సాయివిభు సద్గుణంబులు సాయిలీల
లనవరతమును శ్రద్ధతో నాలకించు
శ్రితుని హృదయంబునందు వసి చిప్రోచు
సాయిభగవానుఁ డెక్కుడు జాగులేక. 44

సాయివిభుఁడు స్వకీయులౌ జనుల కర్ణ
బిళపథంబున హృదయాబ్జములను జొచ్చి
కల్మషంబంతయును నడుగంటఁజేయు,
జలములను శరత్కాలము సలుపునటుల. 45

అవని, విగత కల్మషచిత్తుఁడై నఁవాడు
సాయి పాదాశ్రియం బెడఁబాయఁబోఁడు;
ఎక్కుడైన మార్గాయాసమెల్లఁ బాసి
స్వనిలయముఁ జేరి సుఖియించు పథికునటుల. 46

అరయన్ సాయిపదాబ్జ భక్తికలితస్వాంతుండె ధన్యుండు, వాఁ
డరకాసేనియు లేనివాఁడయినఁ దానోఁగాక; లోకంబులం
దరుదా భక్తుని ప్రేమపాశములచే నాకర్షితుండై విభుం
డరమన్ గాదని విష్ణువే నతని హృన్మధ్యంబునన్
బొల్చెడున్. 47

ఎవని హృదయంబునందు సాయీపరేశుఁ
డెల్ల కాలంబులందు వసించుచుండు;
నతఁడు భక్తిబలమున మోహంబునెల్ల
నణచుఁ దమసంబు భాస్కరుండణచునటుల. 48

తెలియ భగవంతుడౌ సాయిదేవునందు
నొనరు నాంతరంగిక భక్తి యోగమెల్ల
వేగముగ విరక్తిని బ్రభవింపఁజేయు,
దాన, బ్రహ్మ సందర్శన జ్ఞానమొదవు. 49

"సాయినాథ చరణ సన్నిధిఁ జేరుదు
నెల్లకాల మచటనే వసింతు"
ననుచు నెవఁడు దలఁచు నాతఁడ సాయి సా
యుజ్య దివ్యపదము నొందుచుండు. 50

మనసుచే వాక్కుచేత కర్మములవలన
ప్రాప్తమగు మనుజుని పూర్వ పాపఫలము
సకలమును నాశమొందు నిస్సంశయముగ
సాయినాధుని నామ సంస్మరణముననె. 51

నినుఁజింతించినవారి పాపచయమున్ వేగంబపోకార్తు స
జ్జనులై నిన్ గొలువన్ శుభప్రద మనస్సంకల్పముల్ గూర్తు, భీ
తిని, దుఃఖమ్మును, లేమి, బాపుచు, దయార్ద్ర భూతచిత్తుండవై
జనకోటిన్గను నీకుసాటిగలదే? సాయీ! ప్రపన్నావనా! 52

మనసుచే వాక్కుచేత కర్మములనెందు
సాయినాధుని నామ సంస్మరణ పఱగు
నటఁ బవిత్ర కురుక్షేత్ర మలరుచుండుఁ,
దనరును బ్రయాగ నైమిష వనములచట. 53

జాహ్నవీ యమునా సరస్వతులు, వేణి
కృష్ణయును సింధు గోదావరియును మఱియు,
వివిధ తీర్థ సంచయములు వెలయుచుండు
సాయినాథుని సత్కథల్ జరుగునెడల. 54

సాయినాథునిఁ జింతింపఁజాలకున్న
గడియయేఁగాని తుదకొక క్షణముకాని
యదియు వ్యర్థంబు, నజ్ఞానమదియు, మాంధ్య
మదియు, పాపంబు, ఁదీరని హాని, యదియు. 55

సాయి పాదాబ్జచింతనఁ బాయకున్న
వాని కశుభంబు లడఁగు శుభంబులొదవు;
అమరు సత్త్వశుద్ధియుఁ బరమాత్మ భక్తి,
జ్ఞాన విజ్ఞానములు విరాగంబుఁ గలుగు. 56

సకల కాలములను సాయీశు స్మరియించు
నతని పాప సంచయంబడంచి,
మరణకాలమున విమానమునఁగొని సా
యుజ్య మొసఁగి సాయి యోముచుండు. 57

ఏయెడ నేగతినుండిన
'సాయీ'! 'సాయీ' యటంచు స్మరియించునరున్
బాయును బాపచయం, బన
ప్పాయు వికుంఠంబతండు ప్రాపించుఁ దుదిన్. 58

బాబా—అభయప్రదానము

జీవితము నేనిఁ దుదకుఁ ద్యజింతుగాని
యాశ్రయించిన నాభక్తునవలఁ ద్రోయ;
ప్రాణికొక్కట నభయ ప్రదానమొసఁగి,
రక్షణంబుఁ గూర్పక నే నుపేక్ష సేయ. 59

నేనిచట నుండ భయమె
ద్దానను మీకొనరు? మున్ను దబ్బర పలుకుల్
నేనాడి యెఱుఁగ, నిఁకముం
దైన నొకప్పుడును గల్లలాడను, సుమ్మీ! 60

'నేను నీవాఁడ' నని యెప్పుడేనియున్ బ్రి
పన్నుడై యెట్టివాఁడు నేన్ బలికెనేని,
నఖిల భూతంబులకు వైళమ భయమిత్తు
తలఁపుమిది సత్య; మిదియే వ్రతంబునాకు. 61

ప్రతిన నొనర్చి వచింపుమి
క్షితిపయి నాభక్తుఁ డెపుడుఁ జెడఁడంచును, దీ
క్షిత ! నేమాటిచ్చియు నా
శ్రితునకు నెందేని నెగ్గు సేయను సుమ్మీ ! 62

ఏను దేహముఁగాను నే మృతిఁగనను,
అఖిలమును నేన యగుదు నన్నరయుఁ, మెపుడు;
నాదు భక్తుఁడే యెడ నెప్డు నన్నుఁదలఁచు
నట్టకు నప్పుడే తెంచి నే నతనిఁ గాతు. 63

దారువు పాషాణంబుల
తీరునఁ గూలంగఁబడి మృతిన్ గను మత్సే
వారతుని మరువకేఁ బెం
పారంగను బరమపదము నందింతుఁదుదిన్. 6

తనయు కరణి, నన్నుఁ దండ్రిఁగా భావించి,
యాశ్రయించెనేని నతని విడువ;
నతని సంకటముల హరియించి సంరక్ష
ణంబు నిడుదు నిదె వ్రతంబు నాకు. 6

నను గొలుచువాని గేహం
బునఁ గుడువగఁగట్టఁ గొఱతపొసఁగదెపుడు; నా
తని నతని కుటుంబంబును
బనివడి నే వేయికండ్లఁ బరి రక్షింతున్. 65

సకల ధర్మములను జక్కఁగఁ ద్యజియించి
నన్నె శరణుగనుమి, నిన్ను నేను
సకల గతుల పాప సంచయముక్తుఁగా
వింతునింక విడుము వంతలెల్ల. 67

మరణించు వేళ విషయ
స్మరణంబును మాని నన్నె స్మరియించి, కళే
బరమును విడచెడి సుజనుఁడు
పరమపదంబౌ వికుంఠ పదమును బొందున్. 68

కాన, నీవు సర్వకాలంబులం దేమి
పలుకుచున్న నాదుస్మరణఁ గనుమి;
పొసఁగ నీదుమనసు బుద్ధి నాకొసఁగి, న
న్నొందఁగలవు; లేదు, సందియంబు. 69

పఱపు నాయందు తలఁపు; నాభక్తి నెఱపు,
నన్నె యజియింపు, నాకు వందనము సలుపు,
పరమగమ్యమేననుచు నీ వెఱుఁగు, మిట్టి
యాత్మయోగముచే నన్నె యందఁగలవు. 70

నిన్ను నీపరివారము నీదు హితుల
నెల్లగతుల సంరక్షింతు నేన సతము;
అన్ని వేళలయందు నిన్నంటియున్న
నన్ను వీక్షింపఁ గలవీ వనన్యభక్తి. 71

అనయంబును నీ భువనం
బును, నాత్మేతరమునైన భువనచయంబున్,
దన పరిజనులను, బంధుల
ధనముల గేహములఁ బశువితానములెల్లన్. 72

మఱియు నిరతంబు సర్వముఁ
బరివర్జించుచు, ననన్యభక్తిని విశ్వం
భరుఁడైన నన్నె కొలిచెడి
వరమతులను మృతినిఁ బాపి పరిరక్షింతున్. 73

బాబా బోధ

అతులితభక్తిగౌరవసమగ్రతఁ జూపుచు నన్ను మీరలే
గతి నతిప్రీతిఁగాంతు, రటుఁ గల్గు చరాచర భూతకోటినేన్
బ్రతిపదమందుఁ జూడఁ జనఁ బామర దృష్టిని వీడి, పుత్రులా
ర! తెలియుఁడీ సుదృష్టి, సుకరంబుగ నన్ను భజించు
తెన్నగున్. 74

ప్రాణిహృదయంబులన్ బొల్చి యాత్మయనఁగఁ
బరగు నీశ్వరుండైన శ్రీహరిని నేన;
అఖిల భూతజాలంబు నాయందుఁ గనుడీ,
దాన, నేనెంతయేని సంతసముఁగందు. 75

"సకల భూతములను సాయినాథుఁడు భగ
వానుఁ డీశ్వరుండు పఱగు"-ననుచు
నెఱిఁగి ప్రాణివితతి హృదయమేప్సితార్థంబు
లొసఁగి గౌరవింపఁ, బొసఁగు మేలు. 76

దేహమని పల్కఁబడునిది దేవళము, స
నాతనుఁడగు జీవుఁడె శివుఁడై తనర్చు;
అందు నజ్ఞాననైర్మల్యమవలఁ ద్రోసి
పూజసలుపు 'సోఽహం' భావమునను సతము. 77

వెగటురూపుగాని సొగసురూపేన్, బురు
షుండుగాని లేక సుదతిగాని;
ఖగముగాని మృగముగాని తోచునది చై
తన్య వస్తువనుచుఁ దలఁపుమీవు. 78

బాహ్యదృష్టిచే మోహంబు పరిభవమొందు,
లోన-వెలుఁగొందు సత్యంబుఁ గానవగును;
కనులఁ దేఱిపాఱఁగ విప్పి కాంచుదేని
ఈశ్వరమయంబుఁగాఁ దోఁచు నీజగంబు. 79

అందమైనవస్తువు నెందు నరయుదేని,
"హృదయ రంజకమై తోఁచు నిట్టి దీని
రచనచేసినవాఁ డెంత రసికవరుఁడో!"
యంచు నిది మదిలో విచారించికొనుము. 80

ప్రతిజీవంబునఁజేరి, చాటుపడి, సర్వవ్యాపియై, యీశుఁడై
యతులప్రాణిచయాంతరాత్మయయి, కర్మాధ్యక్షుఁడై
లోకసం
స్థితభూతాధినివాసుఁడై, హృదయసాక్షీభూతుఁడై,
నిర్గుణాం
చితుఁడై, కేవలుఁడైన, దేవుఁడొకఁడా, శ్రీసాయి
వర్ధిల్లెడిన్. 81

భూతములకెల్లఁ దగునట్లు ప్రీతిఁబఱపి
విభజనము సేసి యన్నంబుఁ బెట్టనగును;
ప్రాణికోటి నీయిష్టదైవముగఁ గనుము;
ముఖ్యముగ నరునందిట్టి బుద్ధి వలయు 82

భూత తతి హేతువయ్యుఁ, దా భూతకోటిఁ
జొరకయే చొఱఁబడినట్లు పఱఁగువాని;
నగ్ని యందున గురునందు నాత్మయందు
సకలజీవంబులందును నీశ్వరునిఁ, గనుము ! 83

తనను, భగవంతు, నఖిల భూతంబులందుఁ;
బ్రాణి సంచయమును భగవానునందుఁ,
జూడ నేర్చిన యామనుజుండె జగము
లందు భాగవతోత్తముండనఁగఁ బఱఁగు. 84

అఖిల భూతంబులం దంతరాత్మ నగుచు
భూతముల వసించిన నన్ను బుద్ధినెఱిఁగి,
చెలిమిఁ బ్రేమల నెఱపి, వీక్షించి, గౌర
వించి, కోర్కెలర్పించి, యజించనగును. 85

ప్రాణి హృద్గుహన్ డాగిన పరుని నెఱుఁగు
ప్రాజ్ఞమతమిది:- బుధులెదుర్పడెడు నెడల
ముందుఁ జని సాగిలంబడి మ్రొక్కుచుంద్రు:-
దేహభృతికి వర్తించదీతెన్ను - సుహృద! 86

ప్రాణులకు మ్రొక్కులిడి స
న్మానింపుము, సర్వగతుల మానసమున, సా
యీనాథుఁడు భగవానుఁడు
ప్రాణుల యాత్మ స్వరూపుఁడనియెడి బుద్ధిన్. 87

నేను నీవ; భిన్నుఁడ వెందు నీవు కావు;
నీవ నేనౌదుఁ - గనుమిది - దేవదేవ!
ఇట్టి మన యిర్వురను రవంతేనిఁగాని
భేదమును గన నేరరు వేదవిదులు.

పఱఁగ నితరుల కంటె పాపలనుగాని,
యద్దమందైనఁగాని, తన్నరసి నరుఁడు
ద్వివిధరూపంబులుగఁ దన్నుఁ దెలిసికొనెడి,
నదియ నీకును నాకగు నంతరంబు.

అరయ వసుదేవశబ్దితంబౌ విశుద్ధ
సత్త్వమునఁ బరాత్పరుఁడు గోచరమునొందు,
జ్ఞాన మనసుచేఁ గాంతు సత్త్వంబు నంద,
పరుని భగవంతుఁడైన శ్రీ వాసుదేవు.

జయము, సాయి! జగన్నాథ! జయము జయము!
జయము, పాపవినాశన! జయము జయము!
జయము, సాధుజనావన! జయము జయము!
జయము, సర్వఫలప్రద! జయము జయము!

సాయినాథునకును సాటియౌ రక్షకుఁ
గనఁగ లేదు మున్ను వినఁగ లేదు;
మఱియు సాయివిభుఁడు మాంసమేదోఽస్థి సం
భూతుఁడైన మనుజమూర్తి గాఁడు. 9

శ్రీ సాయీ కృపా విశేషము

ఆశ్రయించువారి యందున నెనరూను
సాయి నాథు భక్తి శరణుఁ గనెడి
సజ్జనులకు మోక్ష సామ్రాజ్య మఱిచేత
నమర, వేర విభూతులనఁగ నెంత? 93

"బూటి గోపాలరావు"ను బ్రోచె నెవఁడు?
ఉరగ దష్టుఁడౌ 'మీరకరు' నోమె నెవఁడు?
భక్తబృందంబులకునెల్లఁ బ్రాపెవండు?
అట్టి సాయి, నేఁడును గల, ఁ డరుగఁడెందు. 94

అడలి సంసృతాంబుధి నెట్లు గడతుననుచు,
పరమపదలబ్ధి యేగతిఁ బడయుదనుచు,
వ్యాకులత నొందలవమేని నీకుఁ దగదు;
సకల శుభముల నిడు నీకు, సాయివిభుఁడు. 95

శరణన్నమాత్ర వాత్సల్యంబుఁ బఱపును,
తలఁచిన నభయ ప్రదాన మొసఁగు,
నార్తుఁడననియన్న నార్తి హరించును,
'తన'-'పెర'-యనక యౌదార్యమూను,
పాపంబులఁ దలఁచి కోపంబుఁగనక య
ఘంబుల నిర్మూలనంబు సేయు,
బ్రహ్మాదులకు నేనిఁ బడయ దుర్లభమగు
శ్రేయపథంబు సంసిద్ధి గూర్చు,

సాయి హరి:- కాన, నాశ్రయణీయుఁడతఁడె;
కలరు 'చందోర్కరు'ను 'మిరికరు'ను 'నాచ్ని'
'నార్కె' సర్వము 'నూల్కర్ల' సంగ సాత్వు
లాఱుగురు, నిందుఁగలుగు సత్యంబుఁదెలుప 96

జయమగును నీకు, విజయము
జయమిదె సిత జలజనేత్ర! సజ్జనమిత్రా!
జయమిదియె విశ్వమంగళ!
జయమిదియే సాయి! సాధు సన్నుతలీలా! 97

సాయినాథుండు నాప్రియ జననిసుమ్ము!
సాయిసద్గురుఁడే నాదు జనకుఁడగును;
సాయి పదభక్తిరతులె నాస్వజనచయము,
సాయి విలసిత భువనముల్ స్వీయ గృహము. 98

సత్యవచుఁడవు, హితుఁడవు, సాధు బంధు
వైన నినువీడి మనుజుఁడే యన్యుఁజేరు?
సకలమున్ నిన్నుఁగూడ నొసఁగ వె? నీకుఁ
దఱుగుఁ బెఱుగులున్న వె? సాయి! గురువరేణ్య! 99

వారిజంబుల నలరించు భాస్కరుండు,
కలువలకు మోదమిడుఁ దారకావిభుండు,
కోరకయ నీరు వర్షించు వారిధరుఁడు
సతము పరహితకృతి సల్పు సాధుజనుఁడు. 100

మహనీయ గుణగణాఢ్యులై
మహదర్థముఁ గూర్పఁగాఁ సమర్థులుసుమ్మా!
మహిఁ నెవరోర్తురు బాడబ
దహనుని భరియింప జలధి తక్కఁగ? సాయీ! 101

పరమపురుషు సాయి చరణముల్ సేరియు
నితరవేల్పులను భజింపనేల!
జాహ్నవీతటంబుఁ జక్కఁ జేరి బుధుండు
నీరములకు బావి నెమకునేమి ? 102

శ్రీ సాయిప్రభువే శరణ్యుఁడు

భూరి భయమునుండి ప్రోవఁజాలిన మేటి
యన్యుఁ డెవఁడు లేఁడటంచు నెఱిఁగి,
యాశ్రయంబుకొఱకు నాతుర పడువాఁడు
సాయిప్రభునొకనె శరణుగనును. 103

వ్యసనమడఁచి శ్రేయమొసఁగఁ గంజాక్షుఁడో
సాయికంటె వేరు శరణ మెఱుఁగ;
ధర్మమెఱిఁగి, యితర తలఁపులుడిగి, హృదిన్
సాయినిలిపి భజన సలుపుమీవు. 10

ఆర్తులును, వికలులు, శిథిలాత్మ, లమిత
భీతులును, మహావ్యాధి సంపీడితులును,
సాయినాథుని నామ సంస్మరణమాత్ర
వ్యసనములఁబాసి సౌఖ్యముల్ పడయుచుంద్రు 105

ఆర్తులైన జనుల యార్తిని హరియించి
భీరులైనవారి భీతిఁబాపి,
కల్మషులగు రిపుల కాలదండంబైన,
కృష్ణసాయికెపుడు కేలుమోడ్తు. 106

వారిజ సంకాశుని, కు
ప్సీరమణీయాంబరుని, వినిర్మలు, శ్రిత మం
దారద్రుమము, నచ్యుతు, సా
యీరాముని గొలుచువార లెఱుఁగరు
భయముల్. 107

ఆతఁడె పోప్రభుండు భయమందనివాఁడు శ్రితాళి
కెల్లఁజే
యూఁత నొసంగు వాఁడు భయమొందఁగ నీయని
వాఁడు నయ్యెనే
నాతఁడొకండె; పెక్కురయినంతఁ బరస్పర భీతిగాదె!
యా
త్మేతరమెట్టిదేని నతఁడెంచఁడు మిన్నగ సాయి
సత్ప్రభూ! 108

సాయికృష్ణ! నీవు సత్కృపాళుఁడవు,
దిక్కులేని వారిదిక్కునీవ,
వ సనములను దోగు వారికెల్లరకును
ప్రాపునీవ కావె? పరమపురుష! 109

స్వల్పబుద్ధులైన వారలెంచుచునుంద్రు
స్వజనమనియు, మఱియుఁ బరజనమని;
సాధులౌ నుదార చరితులీ యఖిల జ
గంబునెంత్రు తమ కుటుంబమనుచు. 110

ఉపకృతిని సల్పువాని యందొనర సాధు
తనము జూపెడి యాతని గుణమదేమి ?
అపకృతిని సల్పునాతనియందుఁబఱపు
సాధు సాధుభావమె బుధసమ్మతంబు. 111

అన్యకష్టంబుచే గష్టమందుచుందు్రి
జగతి సాధారణంబుగ సాధుజనము;
అది యహోసర్వ భూతాంత రాత్మమైన
మాధవాంఘ్రి సరోరుహా రాధనంబు. 112

భక్త సులభుఁడగుచు భగవానుఁడౌ సాయి
వెంటనుండు నెల్ల వేళలందు;
భక్తజనులకెపుడుఁ బరిచర్యలొనరించు
నతఁడు ప్రీతినొంద నఖిల మొదవు 113

సాయినాథుపాద సంసేవనమె ముండ్లు
నెగుడు దిగుడులేక నెగడుబాట;
కనులురెండుమూసికొనుచుఁ బర్వెత్తిన
జనుడుకూలబోఁడు-జాఱిపడఁడు. 114

సాయినాథ పరాయణుల్ సచ్చరితు
లైన సాధువులరిగిన యట్టిబాట
భయముఁదోఁపఁగనీక శుభంబు లొసఁగు;
జగతి యందెల్లనిదె ప్రశస్తంబు సుమ్ము. 115

నమస్కృతి

ఎల్లవనితలఁ దల్లులంచెంచువాని,
నఖిల జనముల బంధులంచరయువానిఁ,
గాంచనము మంటి సమముగఁగాంచువాని,
సాయినాథునిఁగొలుతు నంజలిఘటించి. 116

ప్రణమతులివియె జగద్గురు !
ప్రణమతులివియే శివా ! శివంకర ! యోగీం
ద్రనికాయసార్వభౌమా !
ప్రణతులు గురులోక గురువరా ! సాయీశా ! 117

సాయి పదపద్మములకు నంజలి ఘటింతు
సాయినాథున కెప్పుడు పూజలనుజేతు;
సాయి నిర్మల శుభనామ జపమొనర్తు
సాయిదేవ తత్వంబునే సంస్మరింతు. 118

శీర్డియందునఁ దనువు త్యజించి మించె,
భక్తజనులకు దీవనల్ పఱుపనేర్చె
సచ్చిదానంద రూపుఁడౌ సాయినాథుఁ;
డట్టిగురుదేవు, వేమారులభినుతింతు. 119

ఎవఁడు మృత్యుంజయుండో మహేశ్వరుండు,
నమిత శుభదాయకుండు నారాయణుండు,
నఖిల కర్తయజుఁడు, త్రిమూర్త్యాత్ముఁడెవఁడు
అట్టిసాయినాథునకునే నంజలిడుదు. 120

ఆపదలను సతము హరియించువాఁడును,
సకల సంపదల నొసంగు వాఁడు,
విశ్వమోహనుఁడయి వెలయు సాయీప్రభు,
మ్రొక్కువాఁడ మఱియు, మ్రొక్కువాఁడ. 121

గురువే బ్రహ్మయు విష్ణువు,
గురువే విశ్వేశ్వరుండు; గురువేయిల గో
చరమైన పరబ్రహ్మము
గురువు సకలసృష్టి సాయిగురువు భజింతున్. 122

గురువనుంగు తండ్రి, గురువు కూరిమితల్లి
గురువు లోకమందుఁ బరమశివుడు;
హరుఁడు కుపితుడైన గురువు సంరక్షించు
గురుఁడు కోపపడినఁ దిరుగులేదు. 123

ఘనమోహ తిమిరమునఁ జీ
కునివలెఁగనలేక మిగులఁగుందు శ్రితునిపై
కనికరముపూని, జ్ఞానాం
జనమున, గను తెఱపి కూర్చు సాయినిఁ గొల్తున్. 124

అవిరళమగు వృత్త్యాకృతి నమరు నీ చ
రాచరంబగు విశ్వంబు నావరించి,
స్వీయమా దివ్యపదముఁ జూపింపఁజాలు
గురువు సాయిదేవునకు, మ్రొక్కులు ఘటింతు.

సతము శ్రుతి శిరోరత్న సంచయము లెవని
పాద వారి జంబులకు నివాళు లొసఁగు;
బహువిధోపనిషత్కంజ భానుఁడెవఁడు!
అట్టి సద్గురు సాయికే నంజలిడుదు.

ఎవని సంస్మరించిన మాత్ర నే తనంత
జ్ఞాన ముదయించుచుండును మానవులకు;
సకలసత్త్వ సంపత్తియే సాధువఁరుడు;
అట్టి సద్గురు సాయీశు నభినుతింతు.

శాంతమును స్థిరంబుఁ జైతన్యవస్తువై
మోహముడిగి, పాపము క్షమగుచు,
విశ్వమయము, నాదబిందు కళాతీత
మైన గురుని సాయి నభినుతింతు.

జ్ఞానశక్తులకును సర్వాధికారియై
తత్త్వమాలనెఁడద దనరుచుండ,
సక్తిఁ జేరుమాత్ర భుక్తిముక్తు లొసంగు
సద్గురుడగు సాయి సన్నుతింతు.

ళులువిధంబులైన భవములనుండి సం
ప్రాప్తములగు కర్మ బంధములను
స్వాత్మరూపమైన జ్ఞానంబుచేఁ బాపు
సద్గురుఁడగు సాయి శరణు గందు. 130

నాదునాథుఁడు-శ్రీ జగన్నాథుఁడగుచు
సద్గురుండును నిఖిల జగద్గురుఁడయి
అస్మదాత్మయు సర్వభూతాత్మయగుచు
వరలు శ్రీసాయివిభునకేఁ బ్రణతులిడుదు. 131

స మా శ్ర య ము

ధర సంసార మహాంబుధిన్ బలితులై ద్వంద్వానిలోద్ధూతులై
తరుణీ బంధు సుతాది రక్షణ బృహద్భారంబునన్ డస్సి యా
స్థిరమా నింద్రియ భోగతోయముల నార్తిన్ మున్గి, యే తారకం
బెఱుఁగన్ నేరని వారికిన్ గలదు "సాయీ పోత" మాధారమై. 132

శంఖ చక్ర గదాఽభయ శస్త్రహస్త!
మాధ వాచ్యుత! ద్వారకామాయి నిలయ!
సారసాయతలోచన! సాయినాథ!
శరణుఁజొచ్చితి నాకు రక్షణము నిడవె 133

అనుభావ్యం బగు యాతనాభయమదేలా? దుర్మతీ! నీభరం
బును సాయీ ప్రభువూన; బాపరిపులేపున్ బాయఁగాఁ
బోరె? చ
య్యన తేలెమ్మ, - భజింపుభక్తి సులభుండా సాయినిన్;
లోకర
క్షణ దీక్షాపరుఁడాత, ఁడొక్క శ్రితు - నిన్ - గాపాడ
వెనూ్కడునే? 134

అన్నవస్త్రాదికములకై వ్యర్థముగను
జనము లక్కట! వ్యసనంబు ననుభవింత్రు
సకల భువనములను సాకు సాయివిభుఁడు
స్వీయ భక్తజనుల నుపేక్షించునేమి? 135

త్రిజగన్నాథుఁడు, పూరుషోత్తముఁడు హ్యాత్మైవ్యుండు
సర్వార్థ దుం
డజుఁడా సాయివిభుండు గల్గఁగనకే, స్వల్పార్థమాసించి యొ
క్కజడున్, స్వీయ పదాభిమాని, దురహంకారున్ బవల్
రేలు, వెం
టఁజరింపన్ దలపోయు మాదృశులు కట్టా! యెట్టి మూఢా
త్ములో! 136

తలఁప నరులయందు ధర్మార్థ కామార్థు
లైనవారు పశు సమానులంద్రు;
పఱగ ముక్తిగోరు ప్రాణియె యుత్తమం
బగుటఁ గుమతి! మోక్షమాశ్రయింపు, 137

ఎచట యోగేశ్వరుండు సాయీశుఁడుండు
నెచట సాయిాశ్రితుల్ భక్తులెసఁగుచుందు,
గచట, శ్రీయునుభూతి, జయంబు నీతి
నిలిచియుంను నెల్లపుడిది నిజము! నిజము! 138

ఏ యనఘుని స్మరియింప, న
మేయ శుభోత్కరము లొదవు మేదినినా, నా
రాయణ పరావతారున్
సాయీగురుదేవు సతము శరణముఁ గందున్. 139

అమితంబయ్యెను దైన్యహైన్యములు నేవాసక్తిమై దైవయో
గమునన్ జొప్పడు పాపతాపములచేఁ గాయంబువేసారె; లో
భ మొగిన్ గ్రమ్మగ శోక మోహముల క్షోభంబొందె
నీనాదు డెం
దము, కానన్ గృపఁజూచి సాయి! బుధమాన్యా! నన్ను
రక్షింపవే! 140

అంచిత కీటకంబుల మృగాదులఁ బక్షుల, నాగయక్ష రా
త్రించరులన్ మనుష్యులఁ బొరింబొరి యేగతి నెందునెందు జ
న్మించిన, నీదు దివ్యపద నీరజ మందనపాయమైన ని
శ్చంచల భక్తి నీయఁగదె! సత్కరుణామతి! సాయి
మారుతీ! 141

నేనెన్ని వేల కోలఁదుల
యోనుల నెందెందుఁ బుట్టుచుంటినో; యుందం
దీనాకు నీ పదాబ్జ
ధ్యాన సునిశ్చలతఁగూర్పు మనిశము, సాయీ! 142

ఔఁదలనొగ్గి మ్రొక్కెడి రహస్యముగాఁ జెయిఁజాచి వేడునా
పై దయ నూనిలేదనక పాలనసేయవె! నాదుకోర్కె, నీ
పాద సరోజముల్ భవభవంబున నేమఱుపాటులేక య
త్యాదృతిఁగొల్చు భాగ్యమిడుమయ్య! పరాత్పర! సాయి
శంకరా! 143

జ్ఞానవిహీనులు విషయే
చ్ఛానిరతినిఁ జెడని ప్రీతిసలుపు విధమునన్
నీనామ స్మరణను నా
మానసమున ప్రీతిఁగూర్పుమా - సాయివిభూ! 144

మానసముల నీకిడినన్
గామించియుఁ బొందఁబోము కామఫలంబున్
వేమరు వేఁగిన విత్తులు
భూమిని మొలకెత్తఁజేయఁ బోసఁగునే సాయీ! 145

తల సాయీపదధూళి ధూసరితమై ధన్యత్వ మేపార, గ
న్నులు సాయిప్రభు దివ్యదర్శనమునన్ మోహంబు
బోఁద్రోయ, బు
ద్ధి లసత్సాయి పరేశు చింతనను శుద్ధింగాంచ, నీ జిహ్వ య
ర్మిలి సాయీస్తుతిచే సుధారసము వర్షింపన్, ప్రశంసా
ర్హముల్. 146

"సరళులు తుల్యదర్శనులు సాయిశ్రితుల్, భగవత్ప్రి
పన్నః లా,
సురలును వారి సత్కథల సొంపుగఁ గీర్తనసేయుచుంద్రు; శ్రీ
హరియు గదాధరుండయి యహర్నిశ లండగనిల్చు, వారి నె
త్తటి దటియింగఁబోకు"ఁడని ధర్ముఁడు పల్కెడె బంట్లతో
ప్రభూ! 147

న మో వా క ము లు

ప్రణవ తత్ప్రణవార్థ విభాసితుఁడవు,
నిర్మల జ్ఞానమూర్తివై నెగడుదీవు,
పరిధిత శాంతుఁడవును, మూలరహితుఁడవగు
సాయినాథ! నీకిదె నమస్కారశతము. 148

సోముఁడు పితామహుఁడు, ప్రపితామహుండు
వాయువు యముండు వరుణుఁడు వహ్నివీవ,
మ్రొక్కువాఁడ వేమారులు మ్రొక్కువాఁడ,
మ్రొక్కుదును సాయి! నాటినుటి మ్రొక్కువాఁడ 149

ముందు వెనుకను సర్వత్ర వందనంబు
లాచరింతు ననంత వీర్యంబు, నమిత
విక్రమముఁగల్గి యెల్ల వ్యాపించియుంట
సకలమును నీవ; సద్భావ! సాయి దేవ! 150

బ్రహ్మవును సర్వభూతాధి వాసుఁడవును
శాంతుఁడవు, నధికుఁడవు, విశ్వంభరుఁడవు,
వాసుదేవుఁడవును భగవానుఁడీవ;
సాయినాథ! పల్మరు నీకుఁ జేయిమోడ్తు. 151

ఏవిభు కీర్తనార్చనము లెవ్వని సంస్మరణంబు వందనం
బేవిభురూప వీక్షణము లేని కథాశ్రవణంబు సేయ దో
షావళిఁబాసి లోకము సుఖాంచితవృత్తిఁ జెలంగునందు రే
నావిభు భద్రకీర్తియుతు నచ్యుతు సాయిని వ్రాలి
మ్రొక్కెదన్. 152

గుణవృత్తులఁడఁచు వాని
ననుపమ ధనయుతుని, శాంతు, నాత్మారాముం
డును కైవల్యాధిపుఁడయి
వినుతిన్ గను సాయివిభుని వేఁడుచుఁగొలుతున్. 153

ఏపుణ్య లేశమో యిది
పాపరతుండైన వీనిపై సత్కారుణన్
జూపితి, నీసేవకుఁడన్
బ్రాపిడవే! భక్తహృదయవాసా! సాయీ! 154

అఖిల భారత సాయి సంఘాధినేత
యైన నరసింహ సమ్మతో క్తి ననుసరించి
తెనుఁగునన్ సాయిమనన ద్వితీయసర్గ
మర్పనము సేసితిని కొనుమయ్య! సాయి. 155

శ్రీ సాయీమననము

ద్వితీయ సర్గము – సమాప్తము.

శ్రీ సాయినాథార్పణమస్తు.

—०—

శ్రీ వేంకటేశాయనమః

శ్రీ సాయినాథాయనమః

శ్రీ సా యీ మ న న ము

తృ తీ య స ర్గ ము.

ప్రా ర్థ న

ప్రణతులిడుదు నిర్గుణునకుఁ,
బ్రణామములు గుణాత్మునకును, బహురూపునకున్
బ్రణతులివె యరూపునకును,
బ్రణతులు వివిధైక చిత్ర పరరూపునకున్.

వందనము లోకవిభునకు,
వందనములు సాధుభక్త వాత్సల్యునకున్.
వందనము జ్ఞానమూర్తికి,
వందనములు సాయినాథ భద్రాత్మునకున్. 2

మూఢులకు దూరగతుండట్లు పొలుచువాని.
హృదయ పద్మాసనస్థుఁడై పొదలువాని,
నేత్రప్రమాణ మాసింపకే యెసఁగువాని,
జ్ఞాన సాక్షి సాయిప్రభు సతముఁ గొలుతు. 3

పరమ కళ్యాణమూర్తికిఁ గరము మోడ్తు,
విశ్వమంగళునకు భక్తి వినతులిత్తు
సత్య ధర్మప్రభువున కంజలి ఘటింతు,
సాయి కృష్ణునకిదె, నమస్కారమిడుదు. 4

సతత మెడఁబాటులేని నీచరణజలజ
సేవాసక్తిఁ గల్పించి ప్రోవఁగదవె!
చేరితిఁ బ్రపన్న పన్న శాసింపుమీవ;
పరమ యోగీశ! సాయీశ! వందనంబు. 5

అప్రమేయ! దామోదర! హరి! ముకుంద!
అచ్యుతాఽనంత! సర్వేశ! శ్యామలాంగ!
నందనందన! గోవింద! నాగశయన!
వాసుదేవ! సాయిప్రభు! వందనంబు. 6

అవ్యయ! మహేశ్వరా! శౌరి! యజ్ఞ! వరద!
కృష్ణ! దీనావనా! హృషీకేశ! విష్ణు!
బృందవందిత! గోవింద! సుందరాంగ!
వాసుదేవ! సాయిప్రభు! వందనంబు. 7

యోగివి, యనంతమూర్తి, వచ్యుతుఁడవీవ,
పరమ యోగేశ్వరుఁడవును బ్రహ్మవీవ,
నతిశతంబులఁ గొను కరుణాస్వభావ!
శరణుఁజొచ్చితిఁ బ్రోవవే సాయిదేవ! 8

పరమకళ్యాణ! నీకివే, వందనములు,
విశ్వభావన! నీకివే వినతిశతము,
శిర్డినిలయ! నీకివియె జేజేలు వేలు,
శాంత! శాయీశ్వరా! నమస్కారమయ్య! 9

వాసుదేవ! వరద! ప్రణతార్తినాశన!
శంకర! పరమాత్మ! చక్రహస్త!
దేవదేవ! శౌరి! గోవింద! సాయీశ!
వందనములు, నీకు వందనములు. 10

అఖిలలోక శరణ్యుఁడు నార్తిహరుఁడు
సాధువరుఁడు మహాత్ముఁడౌ సాయినాథు
మ్రొక్కు బుధవరేణ్యుల కేను మ్రొక్కువాఁడ
మ్రొక్కువాఁడను, నిత్యంబు మ్రొక్కువాఁడ 11

పెక్కు మంత్ర తంత్రములకై వెదకనేల
సాయిపాదాబ్జ భక్తి పొసంగునేని
తలఁపు ఓమ్ నమ స్సాయినాథాయ" యనెడి
మంత్ర-మఖిలార్థ సాధక తంత్రమగును. 12

సతమున్ వర్తిలునాదు నాల్కపయి మోక్షంబిచ్చు నీనామ, మీ
శ్రితుమేనన్ బ్రసరించు నీదు కరుణాదృష్టుల్ యథేచ్ఛన్, సదా
ధృతి నాడెందమునన్ వెలింగిడిని ఏ దివ్యత్స్వరూపంబు, సం
తత మీ నా తలనిల్చు నీపదము దత్తా! సాయినాథప్రభూ 13

నిజబలము పేర్మి హృదిఁజొచ్చి, నిదురనొందు
వాక్కులను మేలుకొలిపితి ప్రాణమొసఁగి;
జ్ఞాన కర్మేంద్రియో జ్జీవనంబు నిడితి;
పరమపురుష! సాయీప్రభూ! వందనంబు. 14

ఆకసమునుండి గురియు తోయంబులెల్ల
వారి రాశి నంత్యమునందుఁ జేరునటులఁ,
దక్కు దేవతలకు నిడు మ్రొక్కులెల్ల
సాయినాథునిఁజేరు నిశ్శంసయముగ. 15

శరణాగతి

సాయిగురు! జనరంజన! సాయినాథ!
సాయిప్రభు! సకలాశ్రయ! సాయినాథ!
సాయి! సద్గతిదాయక! సాయినాథ!
సాయి! రక్షణంబిడ్డు మావ, సాయినాథ!

సాయిపదములు మనసుచే సంస్మరింతు,
సాయిపదములు వాక్కుచే సన్నుతింతు,
సాయిపదము లౌఁదలనిల్పి దోయిలింతు
సాయిపదయుగంబును సమాశ్రయముగందు. 17

సాయినాథుఁడు తల్లి, శ్రీసాయితండ్రి,
సాయినాథుఁడు స్వామి, శ్రీసాయిసఖుఁడు,
సాయినాథుని కరుణయే సర్వధనము;
ఇతరమెఱుఁగ నెఱుఁగఁజాల, నెఱుఁగజాల. 18

ఆశ్రితారి భీముండు, ప్రేమాభి రాముఁ
డంబుజాక్షుండు, పూర్వపుణ్యైకలబ్ధుఁ,
డఖిల విజయప్రదుండు, దయాంబురాశి
సాయినాథుఁ; డాగురుదేవు శరణుఁగందు. 19

సంశ్రితుల తల్లి, తండ్రియౌ సాయినాథు;
సకలకాంక్షావిహీనుఁడౌ సాయినాథు;
సంసరణ వార్ధి పోతమౌ సాయినాథు;
సాధుగురు; సాయిచంద్రునే; శరణుగందు. 20

పొసఁగ నఖిలభావముల నాపరాత్పరు
సాయినాథునొకనె శరణుగనుమి;
శాశ్వతంబుఁ బరమ శాంతిపదంబుఁ గాం
చఁగఁగలవు తత్ప్రసాద గరిమ. 21

అఖిల ధర్మంబులను బరిత్యజన చేసి,
సాయి ప్రభువర్యునొకనినే శరణుఁగనుమి;
సాయి సద్గురూత్తముఁడె నిన్ సకల పాప
ముక్తునొనరించు దుఃఖంబుఁ బొందనేల? 22

ధనముల్ గుఱ్ఱము లేనులేటికి? సమస్తంబైన రాజ్యంబులే
పని? దారాసుత మిత్ర గేహ పశు సంపత్సంచయంబేల? యో
మనసా! యేక్షణమో నశించునివి, సంబంధంబుఁ బోఁ ద్రోసి, స
జ్జన బోధన్ విని, స్వాత్మసిద్ధికయి శ్రీసాయీశు సేవింపుమా! 23

కర్మఫలము – అనుల్లంఘనీయము

కోరుకొను వస్తువది యెల్ల దూరమగును,
దలఁపఁబోని యర్థంబది దాఁపుఁజేరుఁ,
దాఱుమాఱుసేయు విధి విధానమెఱిఁగి
సాధుజనులు సాయీప్రభు శరణుగందుర. 24
ధరణిఁ దప్పక, విధిరీతి జరుగనున్న
పనుల, మాఱుసేతకెదే నుపాయమున్న,
నడవులంబడి యిడుముల బడెడి వారె
రామచంద్ర నల యుధిష్ఠిర ప్రముఖులు? 25
సౌఖ్య దుఃఖము లితరు లొసంగఁబోరు,
విధి యొసఁగునివి యనుటను వెఱ్ఱితనము;
తానె కర్తనంట వృథాభిమానమగు; స్వ
కర్మపాశ బద్ధంబయి కదలు జీవి. 26

యముని తనయుఁడు ధర్మరాజంతవాఁడు,
గదను ధరియించి భీముఁడు. గాండివంబుఁ
గరమునన్ బూని నరుఁడు, నిండఱకు నాప్తుఁ
డగుచు శ్రీకృష్ణుఁడున్నాఁడ దిగులు లేదె? 27

శ ర ణా గ తి - ఆ వ శ్య క త

కనుచుండన్ జను నాయు, వొక్కదినమేగన్ నాశనం బొందు జ
వ్వనమున్, జన్మదినంబురాదు, జగమున్ భక్షించుఁ గాలుండు, నీ
ధనముల్ బుద్బుద సన్నిభంబులు, తటిత్ప్రాయంబు జీవంబు, కా
వున, నిన్నే శరణంటి, నీయుమభయంబున్ నేఁడ సాయీ ప్రభూ! 28

ప్రబల కాయమున్ గ్రసియించు వ్యాధులెల్ల,
మనసును దహించుఁ గామాదు లనుదినంబు
మృత్యువు దినంబు లెడపి నటించుఁ, గాన,
శరణమిపుడు నాకగు మీవ, సాయిదేవ! 29

అనుదినము మార్పుఁగనెడి కాయము నశించుఁ,
గోరికలఁ జిక్కి చిత్తంబు కుందు సతము,
భోగలాలస యగు నెప్డు బుద్ధి, కాన,
శరణమిపుడ నాకగు మీవ, సాయిదేవ! 30

చిల్లికుండ నీరటు లాయువెల్ల చెడెడిఁ
బఱచు మెఱుపటు చపల యౌవన ధనములు
దఱిసె సింగము వడిని వార్ధకత, కాన,
శరణమిపుడు నాకగు మీవ, సాయిదేవ! 31

సాధుసేవ నీభక్తికి సాధనంబు,
చనువు పొగరునఁ గుదురదా సాధుసక్తి,
అదియె, యెడమైన జ్ఞాన మెట్లనురుఁ? గాన,
శరణమిపుడ నాకగు మీవ, సాయిదేవ! 32

భూతములయెడ సమదృష్టి పొసఁగదయ్యె,
భేద బుద్ధియ నాలోనఁ బాదుకొనియె;
సమతలేకున్న నెటుగల్గు శాంతి?-కాన,
శరణమిపుడ నాకగు మీవ,-సాయిదేవ। 33

వెలి విషయసక్తి నింద్రియంబులు చలించు,
లోని చూపులే దింద్రియాధీన మతికి,
నిన్నువిడిన సౌఖ్యంబది యున్నె? కాన,
శరణమిపుడ నాకగు మీవ.-సాయిదేవ! 34

జ్ఞాన సంసిద్ధికై గురు చరణసేవ
నియమవిధిఁ బొనరింపఁగ నేరనైతి;
తత్ప్రసాదాప్తికదియె సాధనము, గాన,
శరణమిపుడ నాకగు మీవ, సాయిదేవ! 35

దివ్య షిరిడీవాస! యార్తి ప్రణాశ!
ద్వారకామాయి భవన విహార! సాయి!
నీపదాబ్జములఁ దక్క నే ప్రాపెఱుంగ;
కాన, గరుణించి యిడుమి సద్గతిని దేవ! 36

కన, వైరాగ్య వివేకశీలములు నాకాలేవు; లేదయ్యె సా
ధన షట్కంబు ముముక్షు సంపద; విశుద్ధ జ్ఞానమేరీతిఁ గ
ల్గును?-సంసార మహాబ్ధి తారకము నాకున్ జూపి, శ్రోత ప్రబో
ధ నిదానంబగు బుద్ధినిమ్ము, కరుణాంతస్సార! సాయీశ్వరా! 37

సాదరమున, నచ్యుతా! రామ! శ్రీకృష్ణ!
సాయి! యనెడి నామ సంస్మరణమె,
ఔషధంబు:- దీన నడఁగు రోగములెల్ల
నేన పలుకుచుంటి.- నిజము, నిజము. 38

తొమ్మిది రంధ్రముల దే
హమ్మిది, రోగములఁ జెడిన, నౌషధ, "ముధి-తీ
ర్థమ్ములె", - యనుభవ వైద్యం
డమ్మహి సాయీశుఁడో మహేశ్వరుఁడొకఁడే. 39

సాధు ధర్మశీలుఁడు సత్యసంధుఁడైన
సాయినాథుఁడు శ్రీ శేషశాయియేని,
సాటిలేని సామర్థ్య మెసంగునేని,
జాడ్యములఁ బాపుమీ-"యుధి" సత్వరముగ. 40

నీదు పాదాశ్రయముఁ గననేరకున్న
వారి కాపదల్ గూర్పఁగ వలఁతివీవ,
ప్రాణికోటి కాపదలనుఁ బాపఁజేయఁ
జాలుమేటి వీవొకఁడవ, సాయిదేవ! 41

సాయినాథ! జగద్గురూ! శాంతరూప!
నాపదలు గల్గు గాఁవుత నప్పుడపుడు;
దాన; మా కపున ర్భవ దర్శనంబు
నౌ భవద్దర్శనంబు సంప్రాప్తమగును. 42

బిడ్డకారోగ్యకరమని పెట్టుచుండు
నాముదము నప్పుడప్పుడు నొసఁగు జనని;
సాయినాథుఁడావిధిని నొసంగుచుండు
భక్త శుభకారణములని వ్యసనములను. 43

భృత్యజనులకు ప్రభువు కల్పించు శిక్ష
ణంబు లపరిమితానుగ్రహంబు లగును.
స్వల్పమతిని-నా, కెఱుఁగగా శక్తి లేదు,
తగిన బుద్ధి ధైర్యముల నీయఁగదె, సాయి! 44

నీకు శిక్షణీయుఁడు, రక్షణీయుఁడే, ను
పేక్షణీయుఁ డాదరణీయుఁడేని గలఁడె?
ఎల్లఁ బుట్టించి, పెంచి, హరించుపొంటె
తగ రజస్సత్త్వ తమసముల్ దాల్తు, సాయి! 45

అరుదగు నీదునామ సుధనాని కృతార్థుఁడనైతి నేఁడు, నీ
పరమ కథామృతంబు భవపావక తప్తులపైనఁ జిల్కి, యా
దరమునుజూపి, ముక్తికయి దారులఁ జూచెడి వారిఁజేరి, నీ
సురుచిర నామ మంత్రము వసుంధరఁ జాటెద, సాయి
సత్ప్రభూ!　　46

సాక్షాత్కారము

పెక్కుజన్మల సుకృతిఁ గావించియున్న
సజ్జనులకె సద్గురుసేవ సాధ్యమగును,
సేవలను బ్రీతిఁగను గురుదేవు, డట్టి
వారిఁ గరుణించి స్వాత్మరూపంబుఁ జూపు.　　47

ఆశ్రితు లెవ్వార లేరూపమందుఁ గాంక్ష
సేసి నీయందు దాని వాంఛించుచుందు,
రట్టివారికై యారూపమంది తోఁతు
రూపహీనుఁడవయ్యు సాయీ! పరాత్మ!　　48

జనములకు నీదు పదభక్తి సక్తి వేల
కొలఁది జన్మలకావలఁ గలుగుచుండు,
కలియుగమునఁ గేవల భక్తిబలము కతన
సాయికృష్ణుండు మోక్షిల సాక్షాత్కరించు.　　49

దేవతల, భూసురుల, మంత్రి తీర్థములను,
ఔషధమున, దైవజ్ఞునియందు, గురువు
నందు, నెంతెంత విశ్వాస మమరుచుండు,
నరయ నంతంత ఫలము సంప్రాప్తమగును.　　50

అమిత మధురమౌ సాయికథామృతంబు
తనివిదీరఁగ నేఁగ్రోలు కరుణామయుండు
పిలుపువిని వేగడాసెడి భృత్యుపగిది
స్వాంతమందు శ్రీసాయి సాక్షాత్కరించు! 51

ప్రేమ నిర్ఝరి హృదయమందు వెల్లివిరియఁ
గనుల నశ్రులు గ్రమ్మ గద్గదిక దోఁప
ప్రభుపదాబ్జ సంస్మరణంబుఁ బలుపు నాదు
స్వాంతమందు శ్రీసాయి సాక్షాత్కరించు. 52

సాక్షాత్కార ప్రార్థన

నీదు శరణుఁ జొచ్చి నీదు సందర్శన
కాంక్ష నున్న నాదు కనుల యెదుట
నవతరింపు, మందహాస శోభిత ముఖా
బ్జంబు కరుణఁ జిలుక సాయినాథ 53

నీకుఁ దోచినట్లు లేకాలమందెట్టి
రూపుహితవో యట్టి రూపుదాల్చి,
లోకమం దసాధ్యమౌ కార్యములఁ బెక్కు
సలుపుచుందు వీవు, సాయిదేవ! 54

అరయఁగ నామరూప విలయంబులులేక ప్రసాదకాంక్షఁద
చ్చరణ సరోజ సేవలను సల్పు శ్రితప్రకరంబు నోమ నా
దరమున నామ రూపములఁదాల్చి స్వలీలఁ జాటు మేటియౌ
పరమపద దయాంబురాశి భగవానుఁడు; సాయి ప్రసన్నుఁ
డయ్యెడున్. 55

శ్రీ సాయి రాము నేకాంశమున సకలజగము

ముజ్జగములనిండు భూతాత్మ హరి కల్మి
వివిధ భూత వితతి వేఱువేఱ
నఖిల కర్మఫలము లనుభవించును గాన
విష్ణు వవ్యయుండె విశ్వభోక్త. 56

ప్రాణివితతి కంతర్యామి యగుచు నెవ్వఁ
డఖిల భూతంబులన్ జొచ్చి యాత్మబలము
కలిమి భరియించు; నెవని యాజ్ఞలకు వశుల;
మీశుఁ, డా సాయివిభుఁడు రక్షించుమమ్ము. 57

పంచభూత మూలంబౌ ప్రపంచమునఁ జ
రాచరములు వేర్వేరుగ గోచరించు;
నటుల, నొకఁడవయ్యును భిన్నమగుచుఁ దోఁతు
వౌనర నీయందు గలుగు జీవులను సాయి! 58

తగ రజస్సత్త్వ తామ సాత్మకగుణముల
బలమున సృజించి ప్రోచి విశ్వమునడంతు;
వట్టి గుణ కర్మములచేతఁ గట్టుపడవు;
జ్ఞానమయునకు బంధమెక్కడిది? సాయి! 59

తనువులా ద్యుపాధులు కల్పితంబులగుట
భిన్న గతులాత్మయెడ నిరూపింప రాదు:
కాన మవివేక మనునవి కలవె నీకు?
లేదు బంధంబు - మోక్షంబు లేదు, సాయి! 60

యతివర్గంబులకున్ సురాదుల కలభ్యంబౌదు, వీ మహా
కృతమా పుణ్య విశేషమెట్టిదియొ ! శిర్డిన్ నిల్పి
మమ్మాత్మప
ధ్యతఁగైకొంటి; సతీసుతాది బహుళంబౌ నీదు మాయా
ల్పిత మోహాంచిత బంధముల్ దునుమ రావే !
నాథ ప్రభూ!

సత్యమిది-పరబ్రహ్మము సాయి యగును,
సాయికంటెను భిన్నమెచ్చటను లేదు;
కాన, నీ గోచరించు జగంబులెల్ల
సాయినాథ స్వరూపముల్ - సత్యమింత.

సాయియె యుత్తమ వేదము
సాయీశుఁడె యుత్తమంపు జన్మంబయగున్ -
సాయియె యుత్తమయోగము,
సాయియె యుత్తమమగుక్రియ, జగములయందుఁ

సాయియె పరమ జ్ఞానము,
సాయీశుఁడె పరమతపము, సకల తపములన్ ;
సాయియె పరమగు ధర్మము,
సాయియె పరమగతి ప్రాణి సంచయములకున్.

లాభమెది పొంది కోరమే లాభములను,
సౌఖ్యమెది పొంది తఱియమే సౌఖ్యములను,
జ్ఞానమెది పొంది తలఁచమే జ్ఞానములను,
అదియె సాయీశుఁడీ రహస్యంబుఁగనుడి!

చూచి యెద్దాని నితరంబుఁ జూడఁబోము,
పొంది యెద్దాని భవ భయమొందఁబోము,
ఎఱిగి యెద్దాని నన్యంబు నెఱుగఁబోము,
అదియ సాయీశుఁడీ రహస్యంబుఁగనుఁడీ! 66

శ్రీ సాయీనారాయణ మంత్రము

పారమార్థికముగ భగవానుఁడగు సాయి
పరగును సదస త్ప్రపంచ మగుచు;
నరయ నిట్టి సత్య మాధారముగ మన
సంకటంబులెల్ల సమయుఁగాత! 67

బ్రహ్మమైన తాను వికల్పరహితుఁడయ్యుఁ
బ్రాప్యమగుచు నాత్మైక్యాను భావులకును,
తనువు నాభరణా ఖ్యాయుధముల శక్తి
మహిమల వెలింగెడిని తన మాయకలిమి 68

సత్యములుగ వెలుఁగు సకలరూపముల స
ర్వజ్ఞుఁడైన సాయి ప్రభువరుండు
ఎల్లగతుల మనలనెల్లర నేకాల
ములను నెల్లయెడలఁ బ్రోచుఁగాత! 69

స్వీయ తేజమునను బెరతేజుల గ్రసించు
శ్రీ విభుడు నారసింహ సాయి
వెలిని లోన దిశల విదిశలఁ గ్రిందఁ బై
నఖిల లోక భయము లడఁచుఁగాత. 70

సాయి గురువరేణ్యు శరణొందు వారల
కశుభ మెందు లేశ మైన లేదు;
జనన మరణములును జరయును రోగంబులు,
భయము వారలెపుడుఁ బడయఁబోరు. 71

హితబోధ—ఆశ్రయము

చేతులెత్తి బిగ్గఱ బోధసేయువాఁడ
భవ్యమతులు జనుల్ ! వినవలయుఁ బ్రేమ;
భవ మహాభయంకర విష వారకంబు
'సాయినాథాయ నమ' యను జప్యమిలను. 72

బహుళ విష దూర్మి యుత భవవార్ధి మునిఁగి
గతిగనని జనములు నాదు హితము వినుడి!
భ్రాంతినుడిగి వేమఱు జపింపంగ మేలు
దనరు "ఓమ్ నమః సాయినాథాయ"-యనుచు. 73

ఇతర శరణంబు లేశమే నేనెఱుంగ,
నాకు నీవొక్కఁడవె శరణంబువగుదు;
కాన, నీదుకటాక్ష వీక్షణముఁబఱపి
సతము రక్షింపు, రక్షింపు, సాయినాథ! 74

ఆయాసపడని మరణముఁ,
జేయింజాచంగఁబోని జీవన సరణిన్,
నీయెడ నిశ్చలభక్తిని
సాయీ నాకొసఁగుమోయి! సదయుఁడవగుచున్. 75

ఏవరముఁగోర నేను సాయీ మహేశ!
సతము గలుగుత నీపాద జలజ భక్తి;
ఏను బ్రార్థించు ప్రియవరంబిదియె, నాథ!
మరల మరల నిన్ బ్రార్థించు వరము నిదియ

సాయినాథునందు సతతంబు భక్తియు,
సాయిభక్తి జన్మ జన్మమందు,
సతముగల్గుఁగాత-సతముగల్గుత; సుని
శ్చలముఁగాఁగ సతము గలుగుఁగాత! 77

సాయి! నీపదకంజ పంజరమునందు
నీక్షణము చొఱనిమ్ము నా హృదయహంసి;
నంత్యమున కఫ వాత పిత్తాదికముల
కంఠమెడఁర, నిన్ స్మరియింపగలనొ? లేనొ? 78

సాయినాథ! నాకియ్యెడ జననమొసఁగు
కతన నేమేమి యొనరింపఁగలను నీకు?
దేవ! నీ కృపమాత్ర వర్తింతు; నాదు
విధులొనర్పఁగ నిడు జ్ఞాన వీక్షణంబు. 79

ఎంచఁగ నీవకించనులకే లభియించెడివాఁడ కావె?-వాం
ఛించను నీపదాంబు రుహ సేవల కన్యము; నీదురూపుధ్యా
నించెడి ధీవిశాలి యెవఁడే నపవర్గమొసంగు నిన్ను యా
ఛించునె యాత్మబంధనరచించు వరంబుల? సాయిసద్గురు! 80

కనినన్ సత్త్వ రజస్తమో గుణనియుక్తంబౌట నాయూవరా
ళిని బంధంబిడునంచుఁ ద్రోసి, గతమాలిన్య ప్రభావున్. నిరం
జనునిన్, నిర్గుణు, నద్వయున్ బురుషునిన్. సర్వేశ్వరునిన్, సర్వుఁ, జి
ద్ఘనుఁ, జిన్మాత్రు నినున్, భజించెద మహాత్మా! సాయి నాథ ప్రభూ! 81

ధర, 'సంసారము'నందు సారమెది? కాదా యుత్తరార్ధంబు? యా
నరణిన్ జూచిన 'శేషశాయి' యనినన్ సారంబెదో? 'శాయి' యన్
పరభాగంబగు; 'శాయి' లేక నరతత్త్వంబౌను 'శేషాఖ్య'; నీ
శ్వరశక్తిన్, 'శ,స,' లంద భేదమగుటన్ 'సాయి' ప్రపూ రించెడిన్. 82

జ్ఞానము

తెలివినిఁ దగ సమకూరిచి
యలసత మోహంబులుడిపి యతివర్యుఁడు ని
ర్మలుఁడున్ జ్ఞానాకృతియై
వెలిగెడి గురు సాయినాథు వినతి భజింతున్. 83

"ఎవఁడవీవు? నేనెవ్వఁడ? నెచటనార
మేల? యని తత్త్వమును విచారించుకొనుమి"
అనుచు బోధించు సాయీమహాత్ముఁడెపుడు
కీర్తి మనబుద్ధులెల్లఁ బ్రేరేచుఁగాత. 84

గురువు కృపలేకయే మాకుఁ గుదురఁబోవ
దాత్మచే నాత్మదర్శన ప్రాప్తియెందు;
కాన కరుణా కటాక్ష వీక్షణముఁ బఱపి
స్వాత్మరూపంబుఁ జూపింపు సాయినాథ!

బ్రహ్మానంద నిర్వచనము

దేహ చిత్తేంద్రియములకతీత మగుచు
నాది మధ్యావసానంబులందు నెద్ది
పరివిమలాత్మ ప్రసాద సంభవము నగునొ
యట్టి స్థితియె 'బ్రహ్మానంద' మనఁగఁబడును. ౮౬

కామమొనరించె, నొనరించెఁ గామ మింత
కామమేచేయు, నేఁజేయ; కర్త కామ
మేను కర్తనుగాను, చేయించుఁగామ
మేనఁజేయింప; కామమా! మానసమున
కామమును వేల్తు నిదియె యాకామమునందు.

క్రోధమొనరించె, నొనరించెఁ గ్రోధ మింతె;
క్రోధమేచేయు, నేఁజేయఁ గ్రోధమగును
కర్త; నేన్ గాను, క్రోధమే కారణంబు,
ఏనుగాను, క్రోధమా! నీకు నిదియె వేల్తు
వందనంబులు వేవేలు వందనములు. ౮

ప్రణవంబే బ్రహ్మంబగు;
ప్రణవమె వాయువగును, ప్రణవమె సత్యంబౌ,
ప్రణవమె యీ సర్వరంబగు,
ప్రణవంబౌ సద్గురునకుఁ బ్రణతులొనర్తున్. 89

సకల భూతంబులందున సంచరింతు,
వెల్ల భూత హృత్సీను వసింతు వీవు;
ఈవ యజ్ఞ మీవె వేమంత్రి, మింద్రుండీవ,
ఈవ రుద్రుండు, విష్ణుండవీశ, నీవ,
బ్రహ్మయగుదువు. మఱి ప్రజాపతివి నీవ,
అంబువులును దేజంబు రసంబు నమృత
మైన బ్రహ్మంబు లోకత్రియంబు, భూర్భు
వస్సు వర్లోకములు ప్రణవంబ! నీవ! 90

సి ద్ధా ం త ము

శాస్త్ర గురుబోధలను మఱి స్వానుభవము
కలిమి నెద్దాని నరుఁడేడుగడగ నమ్ము
అదియె శ్రేష్ఠంబు; పరమమౌ నదియ; యదె జ
గంబునన్ వాని కవలంబనంబు, సాయి! 91

అ లి ప్త స్థి తి

తత్త్వవిదుఁడైన యోగి యెద్దానినైన
దాను జేయనటంచును దలఁచు; వినుచుఁ
గనుచుఁ, దాఁకుచుఁ జనుచు, మూర్కొనుచు,దినుచు
న్నూర్పులడఁచు నిద్దుర నొందుచుండి. 92

చక్కఁ బలుకుచు విసర్జించుచును గొంచుఁ
గన్నులను దెఱచుచుఁ గనులమూయు
చింద్రియములు మాత్ర మింద్రియార్థముల వ
ర్తించు ననుచు నిశ్చయించుకొనును. 93

ఆయుధంబులు నన్ దెగవేయలేవు
పావకుండేని నన్ను గాల్పంగలేఁడు
జలములీనన్ను దడుపఁగాఁజాల వెపుడు
వాయువేనియు శోషింపఁజేయ లేఁడు 94

తడుప ఛేదింప శోషింపఁ దగులఁబెట్ట
సాధ్యపడ దెప్పుడీ నేను సర్వగతుఁడ
నాశరహితుఁడ స్థిరుఁడ ననాదియైన
వాఁడ శుద్ధ బుద్ధుండనై వెఱగువాఁడ.

జననమేనొంద నెటులుండు జన్మమృతులు?
ప్రాణమేనుగా నెటు క్షుత్పిపాసలొందవు?
స్వాంతమూ కాను, శోక మోహంబులున్నె?
కర్తనా, కాను, బంధ మోక్షములుగలవె? 96

అఖిల భూతసంచయ హృదయములనుండు
ఆత్మనేనని 'చందోర్క'! ర రయుమయ్య!
దోమలీగలు మఱి చిన్న చీమలఁగ భు
జించు చుందునీ విడువస్తు సంచయముల. 97

అంతరంగేంద్రియములుఁ గాయంబుఁగాను
గా నహంకార ప్రాణవర్గములు, బుద్ధి;
తనయ తరుణీధనాది బంధములఁగనను
స్థిరుఁడ, ప్రత్యగాత్మను సాక్షి శివుఁడనేను. 98

మనసు బుద్ధి చిత్త మహంకృతిననరాదు,
రసన నాసికాశ్రోత్ర నేత్రములుగాను,
క్షమ జలాగ్ని వాయు ర్గగనములుగాను,
శివుఁడ, సచ్చిదానందాత్మ శివుఁడనేను 99

పొసఁగదాకృతి, నిర్వికల్పుఁడను, విభుఁడ,
నింద్రియములనెల్లెడ నావరించియుందు,
సర్వసముఁడను, బంధమోక్షములు లేవు.
శివుఁడ, సచ్చిదానందుండౌ శివుఁడ నేను. 100

ఒక్కఁడను-లోన వెలినుందు పెక్కురగుచు
లోన జ్ఞానంబు-వెలిని నజ్ఞానసరణి,
త్యాగగతి లోన వెలిని బంధప్రవృత్తి,
గలిగి క్రీడింతు నేను లోకంబులందు. 101

లయధ్యానము

కమలమందు నంబు కణమేన యగుదును
ఉదయమందు మయ్యొయో మహార్క!
కమలమునకుఁ దగు వికాసము సమకూర్చి
జలధియందు నన్నుఁ గలియనిమ్ము. 102

"ఓమ్ ఘృణిస్సూర్య-ఆదిత్య"! -ఉదయ మొందెడె
నాపర్భి భాకరుఁ డాదిమధ్యావసాన
ములను నెయ్యది జలమొ, యా జలకణంబు
పూర్ణమై వెలింగెడి మహాంబుధినిఁ గలిసె. 103

ప్రతిజ్ఞ - ప్రార్థన

బందుజనులు నను వీడిన
నిందించిన గురు జనములు నిష్ఠుర ఫణితిన్,
డెందమున వెలుఁగు పరమా
నందుఁడు 'శ్రీసాయి', జీవనంబగు నాకున్. 104

సాయిసూక్తి ప్రత్యేకైక శాస్త్రమగును,
సాయినాథుఁడె నిజ దైవమై యొసంగు,
సాయినామ మంత్రమై నాకు జప్యమగును,
సాయిసేవ యొక్కటె కర్మమై యెలర్చు. 105

కినుకన్ బంధులుదూరనీ, గురుజనుల్ గేలీయనీ, త్రోయనీ;
జనముల్ కేకిసలాడనీ, కలత వంశంబంను రేకెత్తనీ;
యనిశ ప్రేమ భరానురాగ ముదితంబౌ నాదు హృద్భృంగమే
క్షణమేన్ మానునె సాయినాథ చరణాబ్జాతామృతా
స్వాదనల్! 106

బాహులెత్తి సత్యంబునేఁ బలుకువాఁడ
కృష్ణ! సాయి! నృసింహా! యంచెవఁడు తలఁచు
నతఁడు మృతివేళఁ బాషాణ మటులఁబడిన
సాయిప్రభువు వానికి నభీష్టములుగూర్చు. 107

వెనుకను ముందును గెలఁకుల,
ననయముఁగడు జాగరూకుఁడై నిజపద భ
క్తుని నన్నుఁగాచు బలవ
ర్ధనుఁ డఖిలవ్యాపి సాయిప్రభు ననురక్తిన్ 108

గత నేత్రును కేకాక్షియ
గతి; యేకాక్షికిని ద్వ్యక్షి గతి యయ్యెడి, నీ
క్షితి ద్వ్యక్షులైన మనుజ
ప్రతతికి ముక్కంటిసాయి పరమ గతియగున్. 109

సర్వమెందుండు, నెటనుండి సర్వమొదవె,
నెవఁడు సర్వంబునన్ సర్వమెవనియందు
నుండు, నెవ్వఁడు సర్వమయుండో, యట్టి
ప్రభువు సర్వాత్మ సాయికిఁ బ్రణుతినేతు. 110

వందనము పరాత్మునకున్
వందనమాత్మప్రదీప భాస్వంతునకున్
వందనము వాఙ్మనంబుల
కందని సాక్షియగు సాయి, కఖిలాత్మునకున్. 111

అంజలి, పరేశుఁడైన బ్రహ్మాణ్యునకును,
వందన, మనంతశక్తి సంపన్నునకును,
మ్రొక్కు, లఖిల రూపునకు నరూపునకును,
ఎఱుక, లాశ్చర్యకృతికి, సాయీశ్వరునకు. 112

'శరణ'నువారి కష్టముల సర్వము రూపడఁగింప దక్షుఁడై
పరమదయాబ్ధియై, బహుళ పాపకుజంబులకున్ గృపాణమై,
చరణగత శ్రితాంబుధికి శారద పూర్ణిమ చంద్రబింబమై
పరగు వరిష్ఠు, శిర్డిపురవాసిని, సాయివిభున్ భజించెదన్. 113

దాచన్ గల్గిన నావివేక మహితార్థంబెల్లఁ గైకొంచుఁ బ్ర
జ్ఞాచక్షుస్థితి లేనినన్ బలిమి నజ్ఞానాంధ కూపంబునన్
ద్రోచెన్ స్వేంద్రియ తస్కరోత్కర, మింకే త్రోవన్ గనన్ లేనినన్
నీ చేయూఁతనొసంగి ప్రోవఁగదె! తండ్రీ! సాయినాథ ప్రభూ! 114

జనభీమంబు నగాధమూలమగు నీ సంసార కూపంబునన్
గనమిన్ గూలితి, దుఃఖ సర్పశతముల్ గాటించుచున్ గ్రమ్మెఁ, ద్రో
వనెఱుంగన్, గృపణుండ, దీనుఁడను, నీపాదాబ్జముల్ ప్రాపుఁ గం
టిని చేయూఁతనొసంగి ప్రోవఁగదె! తండ్రి! సాయినాథ ప్రభూ! 115

నాసముఁడగుఁ బాతకియును
నీసముఁడగుఁ బావనుండు నిజముగ లే, ర
ఏ సంగతిఁగని విహితం
బౌ సరణిఁ దగ విధింపుము! సాయివిభూ! 116

పుడమిపైఁ గాలుజాఱుడుఁ బడినయట్టి
వానికాధారమైన దీవసుధ యగును;
నీయెడల నపరాధముఁ జేయు నాకు
కలదె మఱి పట్టుఁగొమ్మ నీకంటె? సాయి! 117

ఇందు కరుణ నాపయిని నీకుండెనేని
స్వామి! సాయి! విచిత్రమిం దేమికలదు?
పెక్కు లపరాధములను గావించియున్న
తనయుని నుపేక్షసేయునే యనుఁగు జనని? 118

ఏనిపదాంబుజాతముల హృత్కమలంబుల నిల్పి సంతత
ధ్యానసమాధులన్ గలుషమంతయుఁ బాసిన బుద్ధి, నాత్మత
త్త్వానుభవంబు, తోఁచినటులాడుదురో కవు, లట్టి; యాది గీ
ర్వాణుఁడు, సాయినాథభగవానుఁడు, నాకుఁ బ్రసన్నుఁ
డయ్యెడున్! 119

"సాయినాథ! సాయీశ! శ్రీసాయి!" యనుచు
నెల్లరకు నెల్లయెడల స్మరింపవగును;
సాయివిభుమయంబీ జగజ్జాతమెల్ల;
సాయి గురువరు నుపదేశ సారమిదియ. 120

సాయినాథుని నెవఁడు గాంచంగలేఁడు,
సాయి ప్రభువర్యుఁ డెవనిఁ గాంచంగబోఁడు,
వాఁడు లోకంబులన్ నింద వడయుచుండు;
ఏవగించు నాతని యాత్మయేని నతని. 121

శంకరాచార్యునందు నీశ్వరునియందు
సాయినాథునందును శేషశాయియందు,
వస్తుభేదంపు బుద్ధి లవంబు లేదు,
కాని, సాయికృష్ణునియంద కలదు భక్తి. 122

సకల కల్యాణనిధి శేషశాయి, సాయి,
యెవరి హృదయాంబుజముల వసించియుండు
వారికెల్ల వేళల నెల్లపనులయందుఁ
గలుగు విజయముల్, కళ్యాణ గౌరవములు. 123

ఫలశ్రుతి

శ్రీయును బలము నరోగము
ధీ యుక్తియు వాక్పటుత్వధృతులు నజాడ్యం
బాయువు యశోవిశాలత
సాయీనాథుని స్మరింప సంప్రాప్తమగున్. 124

హృదయ పద్మస్థుఁడై సతంబెసఁగువాని,
సతత మభయ మాశ్రితుల కొసంగువాని,
నవ్యయు ననంతు సాయీశు నాశ్రయించు
వారు పరమవైష్ణవసిద్ధిఁ బడయుచుంద్రు. 125

అనిశము సద్భక్తిని, బా
వన మాయుష్కరముఁ బుణ్యవర్ధన మఘనా
శనమగు శ్రీ సాయీప్రభు
మననముఁ జదివినను వినిన మహితార్థమిడున్. 126

కష్ట పాపసంచయము లొక్కటనఁ దొలఁగు
సుస్థిర ప్రజ్ఞ, జీవన సుఖము లొదవు
సత్యముగ సాయినాథ ప్రసాదగరిమ
సత్వరమకల్గు సర్వార్థ సాధకంబు. 127

జగముల సృజించి పెంచి పెల్చనగ్రసించు
నజ హరిహర రూపకుని విశ్వాధిపతిని,
సాయినాథుని యెడ, భక్తిసలుప నేర్చు
వారి కపజయంబు, పరాభవంబు లేదు. 128

కరచరణానుషంగములఁ గాయక వాచక కర్మజంబులున్,
బొంతి, శ్రవణేక్షణా హృదయ మూలములౌ నపరాధ
సంచయం,
బెఱిఁగియొ నెఱుంగకయొ, యేమొనరించితినో, క్షమింపు,
మీ
శ్వర! కరుణాకరా! జయము! సర్వవిధాయక! సాయి
నాయకా! 1:9

నీవ తల్లివగుదు నీవ తండ్రియునౌదు
నీవె బాంధవుఁడవు నీవ సఖుఁడ,
నీవ, విద్యయగుదు నీవె ధనము నాకు
సకలమగుదు నీవ సాయిదేవ! 130

తనువుచే, వాక్కుచేతను, మనసు నింద్రి
యములచేఁ బుద్ధిచే, మఱి యాత్మచేత,
స్వ స్వభావానుసారినై సలుపునట్టి
సకల మర్పించెదను, నీకు, సాయినాథ! 131

సకల మంగళాకరుఁడౌట సాయినాథు
నెవరు హృది నిల్పి సతము ధ్యానించి కొలుచు
చుందురో, వారలకొదవు నిత్యోత్సవంబు,
నిత్యమంగళంబును, మఱి నిత్యలక్ష్మి. 132

ఎవరి హృది మందహాసో
దార ముఖాబ్జుండు సాయి తగ నిలుచునో, య
వ్వారికి జయ లాభములగు;
వారలెఱుంగరు పరాభవాపజయంబుల్. 133

పాపంబులు శమియును, సం
తాపంబులు డుల్లుఁ, బాయు దారిద్ర్యంబుల్,
ప్రాపించు సౌఖ్యసంపద,
నీపాద శ్రవణ మనన నిష్ఠన్, సాయీ! 134

ఎల్లరకును సౌఖ్యముల వర్ధిల్లఁగాత!
ఎల్లరారోగ్యముగను జరింతురి గాత!
కరము శుభముల నెల్లరుఁ గాంతురిగాత!
ఒక్కరేన్ వ్యసనము లొందకుందురిగాత! 142

జలనిధి జలములఁగొని యా
జలనిధికిన్ దర్పణంబొసంగు నటుల, నీ
పలికించిన పలుకులఁ గృతిఁ
బలికి సమర్పింతు, సాయిబాబా! కొనవే! 143

అఖిల భారత సాయి సంఘాధినేత
యైన నరసింహ స్వామి సూక్తి ననుసరించి
తెనుఁగునన్ సాయిమనన తృతీయసర్గ
మప్పనంబిడితిని కొనుమయ్య! సాయి 144

స్వస్తి! వ్యయ వత్సరంబునఁ జైత్రశుద్ధ
దశమి గురువారమున భవతారకముగ
"సాయిమననంబు" పలికి యాసక్తి నీకొ
సంగు నన్ను, నీకృతిఁ, గొమ్ము! సాయినాథ! 145

శ్రీ సాయీమననము — తృతీయ సర్గము

స ర్వ ము – స మా ప్త ము.

శ్రీ సాయీనాథార్పణమస్తు

ఓం - తత్ - సత్.

—o—